# గూడెం మున్సిపాలిటీలో గందరగోళం

- తవ్వేకొద్దీ బయటపడుతున్న నిజాలు
- మున్సిపాలిటీలో కనుమరుగైన ఆర్ఐ
- రూ.3 లక్షలు లంచం ఇచ్చి అదనపు బాధ్యతలు చేపట్టిన జూనియర్ అసిస్టెంట్.?
- రెండు రోజుల నుంచి ప్రజలకు అందుబాటులో లేని అధికారులు

కొత్తగూడెం మున్సిపాలిటీ,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది. తవ్వేకొద్ది మున్సిపాలిటీలో జరుగుతున్న గందరగోళాలన్నీ బయట పడుతున్నాయి. నిజాలు బహిర్గతం

2లో...







# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 29, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## చితిలో నీకు తోడుగా వస్తా..

-నువ్వు లేని జీవితం నాకొద్దు
-భర్త (జవాన్) చితిపై పడుకుని భార్య రోదన
-మిన్నంటిన ఆర్త నాదాలు

16లో...















# గూడెం మున్సిపాలిటీలో గందరగోళం

**(మొదటి పేజీ తరువాయి..)**

అవుతున్నాయి. అసలు కొత్తగూడెం మున్సిపాలిటీని ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అడ్డగోలుగా ఇంటి నంబర్లు ఇచ్చిన వ్యవహారంలో ఆర్ఐను సస్పెండ్ చేసిన విషయం ఇప్పటికి బయటికి రాకపోవడం చాలా ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సదరు ఆర్ఐ ఎక్కడా అని అడిగితే లీవులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అసలు వాస్తవానికి సదరు ఆర్ఐని సస్పెండ్ చేసినట్లు ఆలస్యంగా బహిర్గతం అయింది. అయితే గత కొద్ది రోజులుగా సదరు ఆర్ఐ కనిపించడం లేదు. అయితే నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అసలు నిజాలు బహిర్గతం చేశారు. అయిన ఇంటి నంబర్ల కేటాయింపు రికార్డులు చూసి అవాక్కయ్యారు. ఏంటీ ఈ గందరగోళం... ఎందుకు ఇలా చేశారంటూ ఆయన సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అయితే దీనంతటికి కారణం ఆర్ఐ అని తేలడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఇదే అదునుగా భావించిన జూనియర్ అసిస్టెంట్ అదనపు బాధ్యతల కోసం రూ.3 లక్షల ముడుపులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సదరు వీఆర్వో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేపట్టిన తర్వాత మెల్లగా ఆర్ఐగా చెలామణి అవుతున్నాడు. అయితే ప్రజలు తమ అవసరాల కోసం, సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా సదరు అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ రూ.3 లక్షలు లంచం ఎవరు తీసుకున్నారు... ఆర్ఐని సస్పెండ్ చేసి భారీ మొత్తంలో లంచం తీసుకొని ఇంత అర్జెంట్‌గా జూనియర్ అసిస్టెంట్‌కు అధనపు బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఏముందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రూ.150 కోట్ల కుంభకోణంతో సంబంధం ఉన్న అధికారులే మళ్లీ లంచం తీసుకొని ఈ మహత్కార్యానికి పూనుకొని ఉంటారని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

కంటి వెలుగు వైద్య శిబిరాలు చివరి రోజు అయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ములుగు వెంకటాపూర్ మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాయినిగూడెం, ఇంచర్ల నిర్వహిస్తున్న శిబిరంను సందర్శించి 18 సంవత్సరాల పైబడిన వారిని తరలించాలని, వైద్య సిబ్బంది నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని, దృష్టిలోపాలు ఉన్నవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, అవసరమైన వారికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేయాలని, ఇంచర్ల కంటి వెలుగు శిబిరంలో 18 సంవత్సరాలు పైబడి ఉన్నవారు 1549కి గాను 1463 మందికిక కంటి పరీక్షలు నిర్వహించి ఇందులో 133 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు కలవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగింది. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు 140 మందికి ఆర్డర్ చేసి 11 మంది లబ్ధిదారులకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెసన అందించి జిల్లాలో అంధత్వ నివారణ కొరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. సోమవారం నుండి ఇదే కంటి వెలుగు బృందము బరిగలపల్లి గ్రామంలో పెట్టాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంపుకు సంబంధించిన సమాచారము ముందస్తుగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాజన్న, కార్యదర్శి విజయేందర్, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఆప్టోమెట్రిస్టు వినయ్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మమత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బూరుగుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిఖీ చేసి బూరుగుపేట గ్రామంలో 18 సంవత్సరాలు పైబడిన జనాభా 1300గాను 925 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 141 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు ఉన్నట్లు గుర్తించి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు ఆర్డర్ చేశారు. జిల్లాలో కంటి వెలుగు శిబిరాలలో మొత్తం పరీక్షించిన వారు 1369 మంది, కంటి వెలుగు క్యాంపులు నిర్వహించినవి 11, రీడింగ్ గ్లాసెస్ వితరణ చేసినవి మొత్తం 14, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వితరణ చేసినవి 10891, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేసినవి 42. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.





## పానుగోడు స్కూల్‌ను వరించిన పిఎం శ్రీ

**గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి అనతికాలంలోనే ఉన్నత పాఠశాల స్థాయికి ఎదిగి అత్యధిక విద్యార్థుల సంఖ్యతో కొనసాగుతున్న మండలంలోని పొనుగోడు పాఠశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం శ్రీ పథకం వరించింది. కేంద్రం ఈ పథకం కింద తొలిదశగా దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మహబూబాబాద్ జిల్లా నుండి పొనుగోడు పాఠశాల చోటు సంపాదించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. సిబిఎస్ సిలబస్ అమలు చేయడమే కాకుండా కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా పాఠశాలను తీర్చిదిద్దనున్నారు. మహబూబాబాద్ జిల్లాలో తొలి విడతలో 17 పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక కాగా పొనుగోడు పాఠశాలకు కూడా అవకాశం దక్కింది. ప్రాథమిక పాఠశాల దశలో తక్కువ మంది విద్యార్థులతో కొనసాగుతున్న పాఠశాలను అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో గ్రామానికి చెందిన కోరె వెంకన్న పాఠశాలను దత్తత తీసుకొని క్రమంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఆంగ్లమాధ్యమాన్ని ప్రోత్సహించి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి పాఠశాల నిర్వహణను ముందుకు సాగించడంతో ఒక్కసారిగా ఈ పాఠశాలవైపు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా దృష్టి సారించారు. దీంతో పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. మండల, జిల్లా అధికారుల చొరవతో క్రమంగా గడచిన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చెందుతూ ఉన్నత పాఠశాల స్థాయికి ఎదగగా 2022-23 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి తొలి బ్యాచ్ ఈ పాఠశాల నుండి వార్షిక పరీక్షలకు హాజరైంది. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాల మౌళిక సౌకర్యాలు మెరుగుపడని పరిస్థితిలో మదన పడుతున్న తరుణంలోనే ఈ పాఠశాల పిఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రెయిజింగ్ ఇండియా) పథకం కింద ఎంపిక కావడం గ్రామస్తులకు కలిసొచ్చింది. ఎంపికైన పాఠశాలల్లో మౌళిక సౌకర్యాల అభివృద్ధి, డిజిటల్, ఐటిసి స్మార్ట్ క్లాసులు, అధునాతన పరికరాలతో సైన్స్ ల్యాబ్‌లు, ప్రత్యేక టాయిలెట్లు, లైబ్రరీ, స్పోర్ట్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్న క్రమంలో పొనుగోడు పాఠశాలకు కూడా ఇవి లభ్యమయ్యే భాగ్యం దక్కింది. మండలంలోని పొనుగోడు పాఠశాల పిఎంశ్రీ పథకం కింద ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17 పాఠశాలలను ఎంపిక చూసి గిరిజన ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.






## వీవోఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

**- సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో గత 12 రోజులుగా వీవోఏలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే పొదెం వీరయ్య శుక్రవారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 12 రోజులుగా వీవోఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని, వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన అన్నారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రూ.10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమాను ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, కనుబుద్ది దేవా, ఉబ్బా వేణు, సోడి చంటి, సమ్మయ్య, శివ, గుమ్మడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళలను ఆదరించాలి

**త్యాగరాజ జయంతోత్సవాల్లో విజేత**

**ఖమ్మం, ప్రభాతవార్త**



ప్రాచీన కళలను ఆదరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఖమ్మం మహిళా ప్రాంగణాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి వేల్పుల విజేత అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని గుట్టలబజార్‌లో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు ఆధ్వర్యంలో త్యాగరాజ 346వ జయంతోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. భరతనాట్యం, కూచిపూడి తదితర ప్రాచీన కళలకు ఊతమిచ్చి ఆదరించాలన్నారు. అనంతరం నటరాజ నృత్యానికేతన్ ఆధ్వర్యంలో విజేతను ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో ప్రతిభ చూపిన కళాకారులైన చిన్నారులకు బహుమతులతో పాటు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వై మాధవరావు, అంబేద్కర్ గురుకుల కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వల్లి మేడమ్, ఆయుర్వేద వైద్యురాలు అనసూర్య, నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ మాధవరావు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు**

**ఏటూరునాగారం ప్రభాతవార్త:**

సీఐటీయు జిల్లా కమిటీ సమావేశం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు ఎండి.దావూద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశ ముఖ్యఅతిథిగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి బి.మధు హాజరై, మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాట స్ఫూర్తి దినం మే డేను వారం రోజుల పాటు జిల్లాలో సిఐటీయు ఆధ్వర్యంగా ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. కాబట్టి ఈ మే డే మే 1వ నుండి 7వ తేదీ వరకు వారోత్సవాల ద్వారా కార్మికుల్లో ప్రత్యామ్నాయ శ్రమ సంస్కృతిని పెంచే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహ చారి, ఆర్.నీలాదేవి, బలోజు రమేష్ పాల్గొన్నారు.

# సంతునాయక్‌కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త): కారేపల్లి మండలం, గాదెపాడు గ్రామానికి చెందిన మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు భూక్యా సంతునాయక్‌కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోరూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా సంతునాయక్ 2021లో జరిగిన మేజర్ ఆక్సిడెంట్ వలన మంచానికి పరిమితమై ఎటువంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్నారని, కుటుంబ పోషణ, వైద్యఖర్చులకు డబ్బులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబం గడవడం కూడా ఇబ్బందిగా ఉందని, తోచిన ఆర్థిక సహాయం చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థను కోరడంతో శుక్రవారం మార్పు స్వచ్ఛంద



సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గాదెపాడు గ్రామంలోని భూక్యా సంతునాయక్ ఇంటికెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ సర్వీస్ బఫోర్ సెల్ఫ్ నినాదంతో మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుడిమెట్ల వెంకటరోషన్, దంతాల మణి, చిట్లూరి ఉష, సితార, పద్మ, మునీల, భాను, రమీజ, గుడిమెట్ల నాగరాణి, సీత, దరిపల్లి నాగమణి, భరత్, జయ, వాసు, రామకృష్ణ, కొండ, నర్సనేని పురుషోత్తం, పల్లవి, వినూత, భూక్యా నాగరాజు, ప్రేమ్, భూక్యా లక్ష్మణ్, పద్మావారి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో రైతన్నల రాస్తారోకో

**- ధాన్యాన్ని దగ్ధం చేసి నిరసన తెలిపిన రైతులు- రైతులకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్, టిటిపి, న్యూడెమోక్రసీ**

తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్లలో కొందరు మిల్లర్లు నిర్లక్ష్యం తోడు, తరుగు పేరుతో క్వింటాకు పది కేజీలు తగ్గించడాన్ని నిరసిస్తూ శుక్రవారం తల్లాడలో రోడ్డెక్కటంతో పాటు పండించిన ధాన్యాన్ని రోడ్డుపైన దగ్ధం చేసి నిరసన తెలపటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది.





ప్రభుత్వమే ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పి, రోజుకో గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుండగా, మిల్లర్లు రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీల ద్వారా ట్రక్ షీట్లు వ్రాయించుకుని ట్రాక్టర్లు, లారీల ద్వారా మిల్లులకు తరలిస్తుండగా సవాలక్ష కొర్రీలు పెడుతూ రైతుల సహనాన్ని పరీక్షిస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయోజనం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. వేసవి పంట కావడంతో కటింగ్ అవుతుందనే సాకుతో కొందరు క్వింటాకు పది కేజీలు తాలును తీస్తామని లేకుంటే క్వింటా రూ. 1600లకు కొనుగోలు చేస్తామని చెప్పటంతో ఓ వ్యాపారి ట్రక్ షీట్లు లేకుండానే నేరుగా రూ. 1700లకు కొనుగోలు చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు చేయనని వ్రాతపూర్వకంగా హామి ఇవ్వడంతో రైతులు ట్రాక్టర్ ట్రక్కులను రోడ్డుపై అడ్డుపెట్టి, అధికారులు రావాలి, రైతుల ఐక్యత వర్ధిల్లాలి, రైతులకు న్యాయం జరిగేంత వరకూ పోరాడతామని రైతులకు కాంగ్రెస్, టిడిపి, న్యూడెమోక్రసీ ప్రజాపంథా నాయకులు కాసా సుధాకర్, కూచిపూడి వెంకటేశ్వరరావు, షేక్ లాల్‌మియా, కాపా శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకుడు దుండేటి వీరారెడ్డి కూడా రైతులకు సంఘీభావం తెలిపి, భీష్మించుకుని నినాదాలు చేయటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. దీంతో విషయం తెలుసుకున్న ఎస్సై పి. సురేష్ హుటాహుటీన వచ్చి మీకు న్యాయం చేస్తా, ఉన్నతాధికారులతో చర్చిస్తా, మిల్లర్లతో వెంటనే చర్చించి, దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకుంటా.. నా నమ్మ నమ్మండి అని కోరడంతో రైతులు ఉన్నతాధికారులు రావాలని కోరడంతో నేను న్యాయం చేస్తా అని పూర్తిగా హామీ ఇవ్వడంతో రైతులు శాంతించగా ట్రాఫిక్‌ను పునరుద్దరించడటంలో ఎస్ఐ సాంబశివరావు, సిబ్బంది చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో తహశీల్దార్ శ్రీలత వచ్చి తనకు ముందుగా ఎందుకు సమాచారం ఇవ్వలేదని, నేను మిల్లర్లతో మాట్లాడి ఇబ్బంది లేకుండా



చూసేదాన్ని అని చెప్పడంతో ఇప్పటికైనా చర్యలు తీసుకోండని కోరారు. అధికారులు ఉదాసీనత వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు.

**సివిల్ సప్లై అధికారులతో సమావేశం...**

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాత్రి సివిల్ సప్లై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం నుండి ట్రక్ షీట్ ఉన్న వాహనాలకు కూపన్లు ఇచ్చి వరుస సంఖ్యలో వాహనాలను దిగుమతి చేసుకునే విధంగా గ్రామసేవకులను అందరిని నద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఏది ఏమైనా రైతన్నల రాస్తారోకో అధికారులకు తలనొప్పిగా మారిందనటంలో సందేహం లేదు. అయితే శనివారం జాయింట్ కలెక్టర్ తల్లాడ రావచ్చని తెలుస్తుంది.

## కార్యదర్శుల దీక్షకు సంఘీభావం

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త): వైరా మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని శుక్రవారం చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు స్నానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామక్రిష్ణ వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



నాలుగు సంవత్సరాలపాటు విధులు నిర్వహించి వారి ప్రొబిషన్ పీరియడ్‌ను పూర్తి చేసుకున్నారని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జూనియర్ కార్యద ర్శులు ఉద్యోగాలను రెగ్యుల రైజేషన్ చేయాలని అన్నారు. జూని యర్ కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు.

## గ్రామీణ వైద్యునికి పరామర్శ

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త): ముసలిమడుగు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు, విసన్నపల్లి కృష్ణ గత సోమవారం ఖమ్మంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లోని కిడ్నీకి ఆపరేషన్ చేయించుకొని వైరాలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామీణ వైద్యుల సహాలయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వైరా మండల అధ్యక్షులు మాచినేని శ్రీనివాసరావు, తోటి గ్రామీణ వైద్యులు అతనిని వైరా రాజాశేఖర్‌నగర్ నందు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వైద్యమిత్రులు ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఉమాశంకర్, శ్రీనివాసరావు, వెంకటప్పయ్య, కృష్ణ, సీతారెడ్డి, వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్‌రెడ్డి, సునీల్, బాబూరావు, కృష్ణమోహన్, రాము, రాజేష్, నాగేశ్వరరావు, తెళ్ళపుట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### పంచాయతీ పరిధిలో అల్పాహారం అందిస్తాం



వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త): వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం నిరంతరంగా 66 రోజులు పూర్తి చేసుకుందని వైరా మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పూర్తయిన అనంతరం మండలంలోని పంచాయతీ పరిధిలో అల్పాహారం అందిస్తామని మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ విడిజి2 నంబూరు మధుసూదన్‌రావు తెలిపారు. వైరాలోని మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద దాతలు చావా బుచ్చయ్య, జ్యోతి, మరికంటి రాంగోపాల్, నలిని దంపతులు అందించిన అల్పాహారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఇప్పటివరకు చేయూతనందించిన దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, గద్దె నీరజ, నంబూరి రామారావు, తాళ్ళపల్లి కృష్ణ, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, రాయల కృష్ణారావు, నరేష్, దామోదర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



పెనుబల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు చెలికాని రాజబాబు ఆధ్వర్యంలో శుక్రవారం భవన్నపాలెం, ఉప్పలచెలక గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు ఆవిష్కరించి, ఇంటింటికి తిరుగుతూ రాహుల్‌గాంధి సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి పాలన అంతానికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు కిరణ్, రామిశెట్టి మనోహర్ నాయుడు, వడ్లమూడి కృష్ణయ్య, జిల్లెళ్ళ నరసింహస్వామి, శ్రీరంగ నిలయం రవి, శ్రీరంగ నిలయం చిట్టిబాబు, చెక్కిలాల సతీష్, చిన్నంశెట్టి శివ, నాగచంద్రశేఖర్, బొర్రా బాబు గౌడ్, ఫకీర్ సాహెబ్, బెల్లం కొండ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### పంచాయతీ కార్యదర్శులు రిలే దీక్షలు

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త): రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టారు. అందులో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మండల జూనియర్ పంచాయతీ క్యాదర్శులు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామాల్లో అమలు చేస్తున్నామని, దీని ఫలితంగా గ్రామాలకు జాతీయ, రాష్ట్రస్థాయిల్లో అవార్డులు కూడా వచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నాలుగేళ్ళ ప్రొబిషన్ కాలం పూర్తయిన రెగ్యులర్ విషయంలో ఎటువంటి ఉత్తర్వులు వెలువడనందున రిలే నిరాహార దీక్షలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా తమను రెగ్యులర్ విషయంలో ప్రభుత్వం స్పందించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## పోలవరం ముంపు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

**-సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**




*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ముంపు ప్రమాదం పొంచ ఉన్న భద్రాచలం పట్టణానికి కాపాడడానికి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి రక్షణ చర్యలు తీసుకోవాలని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ భద్రాచలం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇటీవల కేంద్ర జల సంఘం సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం ముంపుకు గురవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముంపు నుండి భద్రాచలం రక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని పోలవరం ముంపు భారిన పడిన కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, కరకట్టను పటిష్ట పరిచి ఎత్తు పెంచి, పొడిగించే దానికి కావాల్సిన నిధులను కేంద్రం నుండి రాబట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు కాబట్టి గోదావరి ఇరువైపులా కరకట్టలు నిర్మించే దానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

**-ఆదివాసీ బహిరంగ సభను సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయండి : మచ్చా**

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా మే 5వ తేదీన భద్రాచలంలో జరిగే గిరిజన బహిరంగ సభను జయప్రదం చేయాలని, మే 3,4 తేదీలలో భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీయం భద్రాచలం డివిజన్ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర్భంగా పట్టణంలోని అన్ని కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు, నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, బీ.వెంకట్‌రెడ్డి, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ విఓఏల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా విఓఏల న్యాయమైన కోరికలు తీర్చాలని సమ్మె 11వ రోజుకు చేరింది. విఓఏలు మండల కేంద్రంలో మా శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని మండుటెండలో తిరుగుతూ బిక్షాటన చేశారు. వీరికి గ్రామ సంఘ అధ్యక్షులు(ఓబీసీ) సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకేపీ వివోఏలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్పుగా గుర్తింపు వచ్చేలాగా శుక్రవారం ముందంజలో ఉంచింది వివోఏ లేనని వారన్నారు. కష్టానికి తగ్గ ఫలితం లేదని వారు వాపోయారు. వీవోఏలకు రూ.26వేలు గౌరవ వేతనం, పీఆర్సి అమలు చేయాలని, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులగా గుర్తించాలని, ప్రమాద భీమా 20 అమలు చేయాలని వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్య భీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన విఓఏలను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలి, వీఓఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ట్యాబులు ఇవ్వాలని, ఆన్లైన్ రిపోర్ట్‌లు చేయమని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని, వీఓఏ జీతాలు విఓఏల ఎకౌంట్‌లోనే వేయాలని, అభయ హస్తం డబ్బులు పొదుపు సంఘాలకు ఇవ్వాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని వివోఏలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏల మండల అధ్యక్షురాలు ఎన్.శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శులు కామాల్బీ, వసంత, కోశాధికారి పోశమ్మ, పాపారావు, సుభద్ర, మండలంలోని 62 మంది ఐకేపీ, విఓఏల సంఘ సభ్యులు, ఓబిలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగుమూడు సొసైటీ పరిధిలో గల ఇనగాలి గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, స్థానిక సొసైటీ కన్వీనర్ శెట్టిపల్లి మధన్ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ పొట్ట పింజర నరసింహ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు, ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పొట్ట పింజర చిట్టిబాబు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తం రాజు, శఖునవీడు సర్పంచ్ ఎర్రమల భాస్కర్‌రెడ్డి, పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, మహిళ మండలి మండల అధ్యక్షురాలు పులి శిరీష, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవికుమార్, సఖునవీడు మజీ సర్పంచ్, విద్యార్థి మండల ఉపాధ్యక్షులు కామిశెట్టి పవన్‌కుమార్, ఎర్రుపాలెం టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఎర్రమల పుల్లారెడ్డి, కర్నాటి పుల్లారెడ్డి, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, పొట్ట పింజర వెంగళరావు, బీసీ నాయకులు కత్తి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్, షేక్ ఇబ్రహీం, తోట పుల్లారావు, పొట్ట పింజర పాపయ్య, పొట్ట పింజర వెంకటనారాయణ రైతులు పాల్గొన్నారు.



## మీనవోలు రైతు వేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించిన న్యాయమూర్తులు

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*




ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో శుక్రవారం సాయంత్రం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, గౌరవ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎండి.జావేద్‌పాషా, మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.ధీరజ్‌కుమార్, అడిషనల్ కోర్టు న్యాయమూర్తి టీ.కార్తీక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ సంస్థ సెక్రటరీ ఎండి.జావేద్ పాషా మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయం, వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించడం కోసం, న్యాయపరమైన సలహాలు ఇవ్వడం కోసం హైకోర్టు ఆదేశాల మేరకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎదురయ్యే సమస్యలు, న్యాయపరమైన సలహాల కోసం ఏర్పాటు చేసే లీగల్ ఎయిడ్ క్లీనికలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, డిప్యూటీ తహసిల్దార్ కరుణాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కే.విజయభాస్కర్‌రెడ్డి, మధిర కోర్టు న్యాయవాదులు కట్ట పూర్ణచంద్రరావు, గంధం శ్రీనివాసరావు, సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, ఎంపీటీసీ కుడుములు మల్లికార్జున్‌రెడ్డి, సగ్గుర్తి కిషోర్, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యురాలు రామిశెట్టి సుజాత, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ జిష్ణు, సుష్మ, అర్చన, వెంకట లీల పలువురు రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

**-చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్**

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారి చెల్పూర్‌లో ఎస్ఐ అభినవ్‌తో కలిసి డ్రంక్ డ్రైవ్ టెస్ట్‌ను నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ బస్ డ్రైవర్‌లకు, లారీ డ్రైవర్‌లకు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.

## జేపిఎస్‌లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**-జేపిఎస్‌ల మండల అధ్యక్షుడు హెచ్ శరత్**

*గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ నాటు సంవత్సరాల సర్వీస్‌ను కలపాలని జేపిఎస్ మండల అధ్యక్షుడు హెచ్ శరత్ డిమాండ్ చేశారు. రాష్ట్రం సంఘం పిలుపు మేరకు గణపురం మండలంలో 14మంది కార్యదర్శులు జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఏప్రిల్ 11, 2023నాటికి 4సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ ముగిసినా కూడా ప్రభుత్వం పంచాయతీ జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, మండలంలోని అన్ని గ్రామాల జేపిఎస్, ఓపిఎస్‌లు సమ్మెలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరిస్తూ విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల సర్వీస్ కాలంగా పరిగణించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారు పనిచేసిన కాలాన్ని ప్రొహిబిషన్ కాంలలో భాగంగా గుర్తించి వాటిని కూడా క్రమబద్ధీకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 317జీఓ వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని పరస్పర బదిలీలు భార్యభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్, హేమంత్, నరేష్, నవీన్, రాజు, షఫీ, రాకేష్, సరిత, దివ్య, శ్రావణీ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలి

**-ఉపాధి కూలీల దినసరి వేతనం పెరిగేలా చూడాలి**

**-గంగారంలో ఉపాధి పనులను పరిశీలించిన యంపిడిఓ**

*కాటారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్న కూలీల వివరాలు తెలుసుకొని వారు మాట్లాడారు. నిర్దేశించిన కొలతల మాదిరిగా పనులు చేసి వేతనాలు పొందాలని సూచించారు. దినసరి వేతనం రూ.272గా ఉందని దానికి అనుగుణంగా కూలీలతో చర్చించి ఉపాధి కూలీలు రోజువారి వేతనం పొందేలా తగు సూచనలు చేశారు. అలాగే పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గంగారంలో ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.91 పొంది ఉన్నారని కావున ఇకపై రూ.210పైన పడేలా కూలీలు పని చేయాలని సూచనలు చేశారు. అదేవిధంగా అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లను పిలిపించి కూలీల వేతనం సరైన విధంగా కలెక్టర్ సూచనలను అనుసరించి పని చేయుటకు చర్యలు గైకొనాలని ఎంపిడిఓ ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ కూలీలు, ఏపిఓ నేరేడ వెంకన్న, పాల్గొన్నారు.

# సమ్మెబాట పట్టిన కార్యదర్శులు



మధిర,ఏప్రిల్28(ప్రభాతవార్త)
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెతో పోరుబాట పట్టారు. రాష్ట్ర కమిటి పిలుపులో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేసేందుకు సిద్ధమై రాష్ట్రవ్యాప్తంగా సమ్మెనోటీసులను ఇచ్చిన క్రమంలో ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం నుండి సమ్మెబాట పట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ నెం.2560/సిపిఆర్, ఆర్ఇ/బి2/2017 తేది 31/8/2018 మేరకు 2019 ఏప్రిల్‌లో విధుల్లో చేరిన తమకు 2022లో ప్రొబేషన్ పూర్తయిందన్నారు. నిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం మరోఏడాది పాటు ప్రొబెషన్‌పీరియడ్‌ను పెంచిందని, ఈగడువుతో నాలుగేళ్ళు కూడా పూర్తయినప్పటికీ ప్రభుత్వం తమ పట్ల సానుకూలంగా స్పందించక పోవడం పట్ల ఆవేదనను వ్యక్తంచేసారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలను ప్రజలకు అందించడంలో తాము బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని కోరారు. ప్రధానంగా తమను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని, నాలుగేళ్ళ ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని, అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారికి జెపిఎస్‌లుగా ప్రమోట్ చేయాలని, మరణించిన జూ.పం.కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారాఆదు కోవాలని, 317జివో వలన నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పరబదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్‌చేసారు. ప్రభుత్వం తమపట్ల సానుకూలంగా స్పందిస్తుందని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఆశాభావం వ్యక్తంచేసారు.




## ప్రజలపక్షాన నిలబడే పార్టీ తెదేపా: 'వాసిరెడ్డి'



మధిర,ఏప్రిల్18(ప్రభాతవార్త)
పేద బడుగు,బలహీనవర్గాల పక్షాన నిలబడి వారి అభ్యున్నతికి కృషిచేసిన పార్టీ తెలుగుదేశం అని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామానాథం పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమంలో బాగంగా మండల పరిధిలోని మాటూరుపేట,మాటూరు గ్రామాలలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పలుకుటుంబాలు పార్టీలో చేరగా వారికి సభ్యత్వాన్ని అందచేసి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పార్టీ ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నదన్నారు. తెలంగాణాలో 19ఏళ్ళుగా అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్షపాత్రను పోషిస్తున్నామన్నారు. సామాజిక తెలంగాణ తెదేపాతోనే సాధ్యమని, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో రాష్ట్రంలో పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకో నున్నదని, ప్రజలందరూ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

## 30న వైఎస్ షర్మిల మధిర పర్యటన

మధిర,ఏప్రిల్28(ప్రభాతవార్త)
ఈనెల 30న మధిర నియోజకవర్గం పరిధిలో అకాలవర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు వైఎస్సార్‌టిపి రాష్ట్రఅధ్యక్షురాలు వైఎస్.షర్మిల పర్యటించనున్నట్లు ఆపార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దొంతమాలకిశోర్‌కుమార్ తెలిపారు. పార్టీ శ్రేణులు,రైతులు నాయకురాలి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## మినీ స్టేడియం పనులను పరిశీలించిన సండ్ర



కల్లూరు, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త)
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి క్రీడా శాఖామాత్యులు శ్రీనివాస గౌడ్, రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు తదితర ప్రముఖులు విచ్చేస్తున్న దృష్ట్యా, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియంను శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి పరంధామరెడ్డి, ఎంపిపి బీరవల్లి రఘు, రై.స.స. ప్రతినిధులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జట్పి కో ఆప్షన్ ఎండి. ఇస్మాయిల్, పోట్రు కిరణ్, వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, నాయకులు మేకల కృష్ణ, సర్పంచ్ రావి సూర్యనారాయణ, కాటేపల్లి రజనీకాంత్, రావమళ్ళ నాగేశ్వరరావు, బైర్ల కాంతారావు, సీహెచ్. కిరణ్, అజ్మీరా జమలయ్య, చారుగుండ్ల సందీప్, బానోత్ కృష్ణ, మోర్తాల పిచ్చిరెడ్డి, మంచాల కృష్ణ పాల్గొన్నారు.

## సీఎం సారూ...! మాకు న్యాయం చేయండి



కల్లూరు, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త)
పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల జూనియర్ గ్రామ కార్యదర్శులు రిలే దీక్షలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల, గ్రామ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం దీక్షలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సర్కార్ అమలుచేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆ పథకాలను వారికి చేరువయ్యేలా కృషి చేస్తుందని, దాని ఫలితంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు రావడం కూడా జరిగిందన్నారు. ఈ విషయం మీద అసెంబ్లిలో సీఎం కేసీఆర్ వాగ్దానం చేశారని, చేసిన వాగ్దానం ఏమైందని ఒకరినొకరు చెవులు కొరుకుంటున్నారు. ఇప్పటికైనా సీఎం మా గ్రామ పంచాయితీ కార్యదర్శులపై దృష్టి సారించి రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జూనియర్ గ్రామపంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు సిహెచ్ఎల్‌డి ప్రసాద్, ఉపాధ్యక్షులు చిన్నాల నర్మదా, కోఆర్డినేటర్ జినుగు ముత్తారావు, మండల జూనిర్ గ్రామ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె



కామేపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :
కామేపల్లి ఎంపిడివో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను శుక్రవారం ఆరంభించారు.రాష్ట్ర,జిల్లా కమిటి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు శ్రీకారం చుట్టారు.తమను రెగ్యులర్ చేసేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ, ఉపాధ్యక్షులు బానోత్ రవికుమార్, జనరల్ సెక్రటరీ పెండ్ర అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ధరావత్ చరణ్, కోశాధికారి లకావత్ మోహన్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హట్కార్ పార్వతి స్పష్టం చేశారు.వన్ నోటిఫికేషన్ వన్ టైమ్ రెగ్యులరేషన్ నినాదాలను పెద్దపెట్టున చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు, గౌరవసలహాదారు మల్లాది భాస్కర్,ఎం.సురేష్, బి.అనురాధ,భార్గవి తేజ,ఎం.రాజ్‌కుమార్, డి.రమేష్,భూక్యా వెంకటేష్,బి.విజయ,వై.విజయ,ఎల్.సురేష్,బి.అనిల్‌కుమార్,వి. రవికుమార్, ఎం.రవికుమార్, ఎన్.రవికుమార్,టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును మోసం చేస్తే కేసులు తప్పవు: శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)
ధాన్యం కొనుగోలు చేసే సమయంలో రైతులను మోసం చేయకుండా కాంటాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పెట్టాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పిటిసి ప్రియాంక, ఎంపిపి భూక్య మౌనికలతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు రైతులను ఏ ఒక్కరోజు పట్టించుకోలేదని రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుసంక్షేమం కోసమే పనిచేస్తున్నారని రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు వివిధ పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెపుతారని గుర్తుచేశారు. గతంలో ఎప్పుడులేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబీమా, రైతుబంధు గత కొద్దిరోజుల క్రితం వర్షాలకు నష్టపోయిన పంటలకు ఎకరాన రూ.10వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా సిఎం సహాయనిధి ద్వారా అనేకమంది బాధితులను ఆదుకోవడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే పిడియాక్ట్ కేసు నమోదు అవుతుందని హెచ్చరించారు. అదేవిధంగా పర్వతగిరి గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్దిమల్లయ్యగౌడ్, సొసైటి కమిటీ సభ్యులు గంధం ఉప్పలయ్యగౌడ్, సర్పంచ్‌లు పూజారి మంగమ్మ, ఇస్లావత్ నీలవేణి, మార్కెట్ కమిటీ సభ్యులు ధరావత్ బాలు, నాయకులు లూనావత్ అశోక్, నర్సింగ్, వెంకన్న, కావటి జనార్దన్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.4లక్షల నిధులతో సిసిరోడ్ పనులు



మధిర,ఏప్రిల్28(ప్రభాతవార్త)
మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో మధిర శాసనసభ్యుడు మల్లుభట్టివిక్రమార్క కృషితో మంజూరైన రూ.4లక్షల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసిరోడ్ పనులను శుక్రవారం ఆపార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ సూర్యదేవరవెంకటేశ్వరరావు,జాలిముడి సర్పంచ్ తడికమల్లప్రభాకర్, రొంపిమళ్ళ సర్పంచ్ మదార్,మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు దారాబాలరాజు,కర్నాటిరామారావు,గ్రామకమిటి నాయకులు దేవరపుమురళి,నాగేశ్వరరావు,పల్లామధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు మెరుగైన సేవలందిస్తాం :డిఎం

మధిర,ఏప్రిల్28(ప్రభాతవార్త)



టిఎస్ ఆర్టీసి పరిధిలోని మధిర డిపో ద్వారా ప్రయాణీకులకు అవసరమైన సేవలను అందించేందుకు కృషిచేస్తామని డిఎం దేవదానం తెలిపారు. శుక్రవారం డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పలువురు ప్రయాణీకులు మధిర నుండి నెమలికి సర్వీస్‌లను పెంచాలని, మధిర నుండి మియాపూర్‌కు సెమీలగ్జరీ సర్వీస్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. అలాగే విజయవాడకు రాత్రి సమయంలో మధిర నుండి సర్వీస్‌ను ఏర్పాటుచేయాలని పలువురు కోరినట్లు డిఎం తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం సర్వీస్‌లను ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఎం తెలిపారు.సురక్షితమైన ప్రయాణాలకు, ప్రయాణీకుల భద్రతకు,రక్షణకు అనేక చర్యలు చేపడుతున్నామని, రాయితీలతో పాటు ప్రత్యేక సర్వీస్‌లను అవసరమైన మేరకు ఏర్పాటుచేస్తున్నామన్నారు.ప్రభుత్వ రంగ రవాణాసంస్థగా ప్రజాసేవలో ఉన్న ఆర్టీసిని ఆదరించడంతో పాటు ప్రతిఒక్కరు తమ ప్రయాణాలను ఆర్టీసి బస్‌లలోనే చేసేలా ప్లాన్‌చేసుకోవాలని డిఎం కోరారు.




# జిల్లా జడ్జిని కలిసిన పోలీసు అధికారులు

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, పోలీసు అధికారులు మర్యాద పర్వకంగా కలిశారు. సూపరింటెండెంట్ జానయ్య, కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు ఎస్‌కే రెహమాన్ అలీ, కొత్తగూడెం డివిజన్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రాజు, అబ్బయ్య, రమాకాంత్, సబ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, తిరుపతి, సుమన్, గణేష్, విజయలక్ష్మి, రాజేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కేసుల గురించి చర్చించారు.

## శాంతిభద్రతకు విఘాతం కలిగించవద్దు : డీఎస్పీ

చంద్రుగొండ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



ప్రశాంతమైన వాతావరణ ఉన్న ఈ ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మద్దుకూరు, బెండాలపాడు శివారులో వలస ఆదివాసీలునివాసం ఉంటున్న మంగళబోడు, ఎర్రబోడు గుంపు గ్రామాలను డీఎస్పీ సందర్శించారు. వారితో మాట్లాడారు. పోడు సాగు కోసం అడవులు, ప్లాంటేషన్లు నరికివేసి ఘర్షణలు సృష్టించవద్దన్నారు. కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దని, ఎవరైనా వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డీఎస్పీ వెంట జూలూరుపాడు సీఐ వసంతకుమార్, ఎస్సై విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఖబరస్తాన్ స్థలం కేటాయించాలని వినతి

చుంచుపల్లి, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని వెంకటేశ్వరకాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ముస్లీంల కోసం కేటాయించిన ఖబరస్తాన్ స్మశాన వాటిక స్థలం విషయమై సర్వే నంబర్ 137/1 స్థలమును ఇచ్చేందుకు స్థానిక తహసీల్దార్‌ను ముస్లీం మైనార్టీ సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖాజాబక్ష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సుమారు 1.04 ఎకరాల స్థలం చూపించడం జరిగింది. మండలంలోని విద్యానగర్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, రామాంజనేయకాలనీ, వెంకటేష్ కాలనీ, సైనిక్‌పురి కాలనీ, గాంధీకాలనీ, రాంనగర్, బాబూక్యాంప్‌లలో దాదాపు పదివేలకు పైగా ముస్లీం కుటుంబాలు ఉన్నాయని, వారందరి సౌకర్యార్థం ఈ స్థలాన్ని వెంటనే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరీఫ్ ఖాన్, జానీపాషా, ఖయ్యూం, జైనుల్లా, ఎండీ హబీబ్, గౌస్, ఖైరుల్లా ఖాన్, ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమ్మగుడి ఫంక్షన్ హాల్‌లో పాండురంగాపురం తండా సర్పంచ్ అజ్మీరా జగదీష్ కుమార్ - రమ్య దంపతుల కుమార్తె వర్షిక చెవులు కుట్టు వేడుకను శుక్రవారం నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పలువురు నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బంధువులు, మహిళలు, యువకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



## వీవోఏల సమ్మెలో భాగంగా బిక్షాటన

జూలూరుపాడు, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



జూలూరుపాడు మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏ సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో 12వ రోజు సమ్మెలో భాగంగా బిక్షాటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరుగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అధికారులకు, ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా టోకెన్ సమ్మెలో చేసినప్పటికీ ఏ మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ట్యాబులు ఇవ్వాలని, ఆన్‌లైన్ రిపోర్టులు చేయమని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉమా, లక్ష్మీ, దుర్గారావు, కోటేశ్వరి, మీనా కుమారి, నాగేశ్వరరావు, సత్యవతి, లక్ష్మీ, బేగం, అశోక్, త్రివేణి, శాంతమ్మలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన జడ్పీటీసీ సున్నం

ములకలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



మండల పరిధిలోని చౌటుగూడెం పంచాయతీలోని గ్రామాల్లో జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా కరెంటు సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆమెకు తెలపగా సంబంధిత ఏఈతో మాట్లాడి సమస్యను వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్య పరిష్కరిస్తామని చెప్పినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల ఓబీసీ అధ్యక్షుడు పుప్పాల హనుమంతు, కొదుమూరి జగదీష్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## పాల్వంచలో ఫుడ్ విజిలెన్స్ తనిఖీలు

పాల్వంచ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



పాల్వంచ మార్కెట్‌లో ఫుడ్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. మార్కెట్‌లో వరుసగా మూడు షాపులను తనిఖీ చేసి కేసు రాశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ దస్తగిరిలు ఈ తనిఖీలు చేశారు.

## మేడేను విజయవంతం చేయండి

ములకలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :




మేడేను పల్లె, పట్టణ, వాడ వీధుల్లో ఎర్రజెండా ఎగరవేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవీ.అప్పారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మేడే వేడుకలను వాడవాడలా నిర్వహించాలని, కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలని, కార్మికులు పోరాడి 29 చట్టాలను బీజేపీ ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికవర్గ హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఉపాధికార్మికులకు 200 రోజులు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అనాథ బాలికలకు పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత అడ్మీషన్లు

కొత్తగూడెం, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికల కోసం హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఈ విద్యా సంవత్సరానికి గాను ఉచిత అడ్మీషన్లు కోసం ధరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో సివిల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ విభాగాల్లో ప్రతీ కోర్సుకు 60 సీట్ల చొప్పున మొత్తం 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని అందులో 70 శాతం తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద అనాథ బాలికలకు, దివ్యాంగులకు 3 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కళాశాలలో అడ్మీషన్లు పొందాలనే బాలికలు ధరఖాస్తు ఫారాలు కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో తీసుకొని మే 10వ తేదీలోగా పూర్తి చేసి సమర్పించాలని అన్నారు. ఇతర సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఝాన్సీ మృతికి ఎడవల్లి నివాళి

చుంచుపల్లి, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని బదావత్ తండాలో చంద్ర ఝాన్సీ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# ప్రజలకు తాగునీరు అందించడంలో పాలకులు విఫలం

**- స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రజల సమస్యలు పట్టవా**

**- ప్రజలకు ప్రతీరోజు తాగునీరు అందించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రజలకు తాగునీరు అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి గాజులరాజం బస్తీ 35వ వార్డులో ప్రజలకు తాగునీరు అందించాలనే డిమాండ్‌తో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం




నిర్వహించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ... పట్టణంలో నాలుగు రోజులుగా కిన్నెరసాని మంచినీరు రాక ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు, వారి భరనతలకు డబ్బులు సంపాదించుకోవడం మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యల పరిష్కారంలో లేకపోవడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యే వనమా కొత్తగూడెం మున్సిపాలిటీకి కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ప్రజలకు తాగునీరు అందించడంలో విఫలమయ్యారని, తక్షణమే ఎమ్మెల్యే జిల్లా అధికారులు స్పందించి కిన్నెరసాని తాగునీటిని ప్రతీరోజు సరఫరా చేయాలని లేనియెడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, గుడివాడ రాజేందర్, పగవాల రుద్రయ్య, దేవతల నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.







## సత్తుపల్లి సీహెచ్‌పీని సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎండీ రజాక్ సత్తుపల్లిలోని ఈపీసీ సీహెచ్‌పీ డీజీఎం సోమశేఖరరావును కలిసి క్యాంటీన్, వాటర్ కూలర్, బస్ షెల్టర్, రెస్ట్ హాల్ తదితర కార్యక్రమాల మౌలిక వసతులు కల్పించడం గురించి చర్చించారు. వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కృష్ణయ్య, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్ బాబు, పిట్ సెక్రటరీలు జేఎస్ఆర్ మూర్తి, జీఎం కమిటీ మెంబర్ చెన్నకేశవరావు, సీఈఆర్ క్లబ్ జాయింట్ సెక్రటరీ గణపనేని శ్రీనివాసరావు, ఉపేంద్రాచారి, కేవీ రావు, నాగేందర్‌రావు, నాగేంద్రరావు, నాగయ్య, ఆర్‌వీ రమణ, బి.శ్రీనివాస్, శ్రీనివాస్, యూసుఫ్, క్రాంతి, అంబ్రోస్‌లు పాల్గొన్నారు.

## మదీనా మసీద్‌లో ఈద్ మిలాబ్

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



రామవరం 14 నంబర్ ఏరియాలో మదీనా మసీదులో శుక్రవారం ఈద్‌మిలాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ... రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెంలో రెండు ఈద్గాలను మున్సిపాలిటీ డబ్బులు వెచ్చించి శుభ్రం చేయించడం, అలాగే షామియానాలను వేపించడం మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని, ఈ ఆనవాయితీ ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని దేవుని కోరుకుంటున్నానని అన్నారు. ముస్లీం సోదరులకు ఎటువంటి సమస్య వచ్చినా తన దగ్గరకు వస్తే సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం ముస్లీంలు కాపు సీతాలక్ష్మీ - కాపుకృష్ణ దంపతులను శాలువ కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, 2 ఇంక్లైన్ సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ రమేష్, మసీద్ సదార్ హుస్సేన్ భాయ్, పాషా భాయ్, అంకుష్, షమ్మి, మౌలానా పాల్గొన్నారు.



## ఉపాధి కార్మికులతో కలిసి పనుల్లో పలుగు పట్టిన తాటి

ములకలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మండలంలో సుబ్బనపల్లి గ్రామంలో ఉపాధిహామీ కార్మికులు పనులు చేస్తుండగా అక్కడకు వెళ్లి వారితో పలుగు పట్టి పనుల్లో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు ప్రభుత్వమే మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. అదేవిధంగా కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎవరూ అధైర్యపడవద్దని కూలీలకు వివరించారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేస్తుందన్నారు. 500లకే గ్యాస్ అందిస్తామని, రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఎకరాకు రూ.15వేలు పంటసాయం అందిస్తామని తెలిపారు. బొగ్గారపు సత్యనారాయణ, సోయం చిన్నారి, అమర్‌సింగ్, కోండ్రు భాస్కర్, జహీర్, పాలకుర్తి రవి, రమేష్, చంద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్వేశ్వరరావు, కుంజా రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇంటర్నేషనల్ డాన్స్‌డే

పాల్వంచ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



పాల్వంచలోని వాసవీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక సౌజన్యంతో ఇంటర్నేషనల్ డాన్స్‌డే సాంస్కృతిక కార్యక్రమాలు బేర శ్రీలక్ష్మి కోలాటం ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. చిన్న పిల్లలు భరతనాట్యం చాలా చక్కగా ప్రదర్శించి అలరించారు. తదుపరి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కన్వీనర్ చలువాది ప్రకాష్, శివాలయం అధ్యక్షుడు మచ్చ శ్రీనివాసరావు, సేవాధళ్ సభ్యులు పెరిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిమ్ శ్రీనివాస్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా కోలాటం లక్ష్మిని అందరూ అభినందించారు.

# రైతు ప్రయోజనాలే సొసైటీ పాలకవర్గం లక్ష్యం

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

రైతు ప్రయోజనాలే లక్ష్యంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచలోని సొసైటీ కార్యాలయం పాలకవర్గం సమావేశం జరిగింది. సొసైటీకి 2016-17 సంవత్సరాల నుంచి రావాల్సిన హమాలీ ఖర్చులు విడుదల చేయాలని అధికారులకు విన్నవిస్తూ తీర్మానించారు. ధాన్యం కొనుగోలుపై, సెంటర్ల నిర్వహణపై చర్చించారు. పాల్వంచ సొసైటీ పాలకవర్గ సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం 2017-18 సంవత్సరంలో రాష్ట్ర ద్వితీయ ఉత్తమ సొసైటీగా పాల్వంచకు



రు.20 వేలు నగదు, షీల్డులు బహుకరించిందని అన్నారు. అదే విధంగా 2020-21లో జిల్లా ఉత్తమ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారన్నారు. రైతులకు ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. 2022 సంవత్సరంలో రైతులకు రూ.32.90 లక్షల రుణాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్ రావు, కనగాల నారాయణరావు, సామా జనార్ధన్‌రెడ్డి, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వర్లు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సొసైటీ సీఈవో జి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కిన్నెరసాని నీటి సరఫరాకు పైన్‌లైన్ మరమ్మతులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణంలోని 36 వార్డులకు కిన్నెరసాని నీటి సరఫరా చేసే 800 పీఎస్‌సీ పైప్‌లైన్ రేగళ్ల పెద్దతండా, కాల్వతండా వద్ద ఈ నెల 27వ తేదీన నిలిచిపోయింది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, కలెక్టర్ ఆదేశాల మేరకు మరమ్మతు పనులు చేపట్టారు. కాల్వ తండా వద్ద నూతనంగా నిర్మించిన హెడ్‌క్వార్టర్స్ వద్ద కేటీపీఎస్ కెనాల్ నుంచి నీటి కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ పనులను చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘు, డీఈ నవీన్‌కుమార్, ఏఈ డి.రాము, టీపీఎస్ పభ్రాకర్, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్‌యాదవ్, అంబుల వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు మాదా శ్రీరాములు పాల్గొన్నారు.

# వడ్డీ మాఫీ నిధులేవి ?

48 రోజులు గడిచిన

ఇవ్వని ప్రభుత్వం

ఎదురుచూస్తున్న

మహిళా సంఘాలు

మండలానికి రూ.

2.65 లక్షలు మంజూరు..

కరకగూడెం,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మహిళాదినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రవేశ పెట్టిన వడ్డీ మాఫీ పథకం నిధులు ఇంకా జమ కాలేదు 48 రోజులు గడుస్తున్నా నిధులను విడుదల చేయలేదు.వడ్డీ మాఫీ పథకం ప్రకటనతో గ్రామ సమాఖ్యల్లోని సభ్యులు ఎంతో సంబర పడ్డారు.కార్యక్రమాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు.కానీ నిధులు కోసం మహిళలకు ఎదురు చూపులు తప్పడం లేదు.త్వరగా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని మహిళలు కోరుతున్నారు.కరకగూడెం మండలంలో 27 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి.అందులో 4108 సభ్యుల వరకు మహిళలు సభ్యులుగా ఉన్నారు.గతంలోనే ఆర్థిక మంత్రి హరీష్‌రావు మహిళా సమాఖ్యల వడ్డీ మాఫీని రెండు విడతల్లో చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.2018 నుంచి 19 సంభందించిన 3 నెలలు,2019 నుంచి 20కు గాను సంభందించిన రుణాలకు వడ్డీని మొదటి విడతగా మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మండలంలో మొత్తం 15 నెలలకు సంభందించి రూ.2.65 లక్షలు మంజూరాయ్యాయి.ఇంకా 2 ఏళ్లకు సంభందించి వడ్డీ మాఫీ కావల్సి ఉంది..



ఉత్తర్వులు వెలెవడినా..!

మార్చి 8వ తేదిన వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి 48రోజులు గడిచినా..గ్రామ సమాఖ్య ఖాతాల్లో మ జమ కాలేదు.ఈ నిధుల కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు.అధికారికంగా మాత్రం ఉత్తర్వులు వెల వడ్డాయి.నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో తెలియని పరిస్థితి.మిగతా 24 నెలలకు సంభందించిన రెండో విడత వడ్డీ మాఫీ ప్రకటన ఎప్పుడు వస్తుందో తెలియదు.ప్రభుత్వం ప్రకటించిన తరువాత కూడా ఖాతాల్లో జమ చేసేందుకు ఇంత గడువు ఎందుకవుతుందని మహిళా సంఘాల సభ్యులు వాపోతున్నారు.కాగా ఇది కేవలం ఎన్నికల కోసం ప్రకటించిన స్కీం అని ప్రతి పక్షపార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.మహిళల ఓట్ల కోసం అధికార పార్టీ వేసిన ఎత్తుగడగా వారు అభిప్రాయపడుతున్నారు..

త్వరలోనే జమవుతాయి.

ఏపీఎం త్రిగుణ కరకగూడెం



ప్రభుత్వం 15 నెలలకు సంభందించి వడ్డీ మాఫీ ప్రకటించడంతో మహిళల ఒదరు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి రూ 2.65 లక్షలు వడ్డీ మాఫీ నిధులు మంజూరయ్యాయి.త్వరలోనే గ్రామ సమాఖ్యల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందింది.మహిళలు ఎలాంటి ఆందోళణ చేందాల్సి న అవసరంలేదు.

# ఘనంగా పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

పాల్వంచ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరగనుంది. ఇందులో భాగంగా నూతన ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. యాగశాలను నిర్మిస్తున్నారు. బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి సిద్దాంతి నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. వచ్చేనెల 13వ తేదీన ఉదయం



9.24 గంటలకు ధనిష్టా నక్షత్రయుక్త మిథున లగ్న పుష్కరాంశమున శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి, పోతురాజు, ఛండీ చాముండీ, ద్వారపాలికల, జీవయంత్ర, ప్రాణ: దేవతా ప్రతిష్ఠలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 10 నుంచి 14వ తేదీన ఆగమశాస్త్రనుసారంగా శతాధిక ప్రతిష్టాపక సిద్దాంతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న లేళ్ల

జూలూరుపాడు, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని గుండ్లరేవు గ్రామంలో 11 నెలల క్రితం తాటి స్వప్న అనే మహిళకు ధనుర్వాతం (బాలింత) సోకి చనిపోవడం జరిగింది. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన జూలూరుపాడు మండల సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆ కుటుంబ సభ్యులకు తనవంతుగా రూ.20 వేలు నగదును కుమారుడి పేరున జూలూరుపాడు ఎస్‌బిఐలో ఫిక్సిడ్ డిపాజిట్ చేపించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని ఆదుకున్న లేళ్ల వెంకటరెడ్డి మరణాన్ని మర్చిపోలేమని అన్నారు. ఈకార్యక్రమంలో బానోత్ విజయబాయి, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూధన్‌రావు, శ్రీనాదరాజు నాగరాజు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు, కాలం వెంకటేశ్వర్లు, సాయిల కృష్ణయ్య, నరసారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామ పంచాయతీలో ఉన్న రైతు వేదికలో శుక్రవారం రైతులకు ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని సివిల్ జడ్జి ముఖేష్ అగ్రిలీల్ ఎయిడ్ క్లీనిక్‌ను ప్రారంభించారు. రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన రైతు సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన, రైతులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడమే వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రతీ రైతు విత్తనాన్ని కొనేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి కొనుగోలు చేయాలని సలహాలు చేశారు. ఈ క్లీనిక్‌లో పేరా లీగల్ వలంటీర్లు ఉండి తగిన సలహాలను, సూచనలు రైతులకు అందజేశారు. ప్రతీ రైతు తమ ఎంపిక చేసే విత్తనాలను అవి నాణ్యత కలవ కదా అని తెలుసుకునేలా ఈ కేంద్రం ద్వారా చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్య ప్రకాష్, ఉద్యానవన అధికారి మరియన్న, అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ అధికారి వాసవీ రాణి, ఏవో సతీష్, ఏఈవో సందీప్, డీసీసీ డైరెక్టర్ కోటేశ్వరరావు, భావ్‌సింగ్, సత్యనారాయణదొర తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన పొంగులేటి

పాల్వంచ, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమ్మగుడి ఫంక్షన్ హాల్‌లో పాండురంగాపురం తండా సర్పంచ్ అజ్మీరా జగదీష్ కుమార్ - రమ్య దంపతుల కుమార్తె వర్షిక చెవులు కుట్టు వేడుకను శుక్రవారం నిర్వహించారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు వి.హాతీరాం నాయక్, తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిలాల్ నాయక్, డీఈ కేటీపీఎస్ కిషన్ ఆనయక్, రాంజీ, ఏడీ రాము, శంకర్ నాయక్, రాము, కిషోర్, అజ్మీరా నాగేంద్ర నాయక్, దేవులాల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బంధువులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

## టీపీఎస్ఎఫ్ అధ్యక్షురాలు రాధిక

చింతకాని, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి తమ డిమాండ్లను నెరవేర్చాలని టీపీఎస్ఎఫ్ మండల అధ్యక్షురాలు మరీదు రాధిక డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మా సర్వీస్‌ను రెగ్యూలరైజ్ చేయాలని చెప్పి 13 ఏప్రిల్ 2023వ రోజున సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సమ్మె నోటీసు పిరియెడ్ ముగిసినందున నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 4సంవత్సరాలు గడువు పూర్తి అయినప్పటికి జేపీఎస్‌లను రెగ్యులరైజేషన్ సంబంధించి ఏలాంటి ఆర్డర్స్ రానందున తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా డివిజన్ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు వెంటనే జీవో విడుదల చేయాలని, గడిచిన 4సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌గా ప్రమోట్ చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రేంత్‌ని నిర్ధారించి ప్రకటించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఓపీఎస్‌లను జేపీఎస్‌గా కన్వర్ట్ చేసి ఓపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 317జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు చేసి పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లెపు రవీందర్, పంచాయతీ కార్యదర్శులు కన్నం రాజేష్, మహేష్, మురళి, సీత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండలంలోని డీ.కొత్తగూడెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాలకు ఆదివాసీ మహిళా చైతన్య శక్తి భద్రాచలం ఆధ్వర్యంలో శుక్రవారం వంటపాత్రలు, చీరలు, దుప్పట్లు, లుంగీలు, బిందెలు, బియ్యాన్ని పంపిణీ చేశారు. శుక్రవారం డీ.కొత్తగూడెం గ్రామంలో ఆదివాసీ మహిళా చైతన్య శక్తి సభ్యులు బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు బీ.వెంకటలక్ష్మి, అనసూయ, అరుణ, భారతి, కల్పన, ఆశాలత, సాయమ్మ, ధనలక్ష్మి, సుశీల, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇచ్చిన లక్ష్యాలను సాధించేలా వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలి

## జిల్లా వైద్యాధికారిణి

## డా. బి. మాలతి

ఖమ్మం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



జిల్లా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తూ ఇచ్చిన లక్ష్యాలను సాధించి వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధంగా వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి అన్నారు. శుక్రవారం ఐడిడిసి కార్యాలయంలో గల మీటింగ్ హాలు నందు వైద్యాధికారులకు, సూపర్ వైజర్ సిబ్బందికి మరియు డిఈఓ లకు రివ్యూ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సబ్ సెంటర్‌లోగల (ఏఎన్ఇ)గర్భిణీ స్త్రీల నమోదు దగ్గర ఉంటూ4 చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించి వారికి తగిన పరీక్షలు, చికిత్సలు, భర్త్ ప్లాన్ చేసి ఆస్పత్రులతో కాన్పులు పెంచడం, ముఖ్యంగా సాధారణ కాన్పులు ప్రోత్సహించడం కాన్పు అయిన వెంటనే తల్లి, పిల్ల ఆరోగ్యం పెంపొందించే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిఅట్టి సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలన్నారు.



ఆరోగ్య కేంద్రాలలో తగిన మందులను నిల్వ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమంలో అర్హులైన వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేయాలని, రీడింగ్, ప్రిస్క్రిప్షనన గ్లాస్‌లు లబ్దిదారులకు అందించి సేవలందించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయవంతంగా అమలు చేయాలని, అసంక్రమణ వ్యాధులను (ఎన్.సి.డి) గుర్తించి తగిన పరీక్షలు జరిపి ఎప్పటికప్పుడు తగిన చికిత్సలు అందిస్తూ వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా (ఆర్.ఏ.టి) పరీక్షలను కనీసం 20 మందికి చేయాలని సూచించారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ చికిత్సలు, పరీక్షలు చేయాలన్నారు. అలాగే వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలనువివరించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ తగిన లక్ష్యాలను చేరుకోవాలని ఆమె కోరారు. సరిగ్గా స్పందించకపోయినట్లయితే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీవో (ఎంసిహెచ్) డా. వి. సైదులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పీవో ( సిహెచ్ఐ) డా. ప్రమీల, వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, డిఇఓలు మరియు సిబ్బంది పాలొగన్నారు.

# కామర్స్ విద్యతో ఉజ్వల భవిష్యత్

## ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:



కామర్స్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు సమాజంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్.బి.ఐ.టి.ఆర్జేసి కృష్ణ అన్నారు. ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్డు ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాలలో 'కామర్స్ డే' వేడుక కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కృష్ణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సత్ప్రవర్తన మరియు మంచి నడవడిక కలిగి ఉండి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పెద్దల పట్ల గౌరవ భావంతో మెలగాలని సూచించారు. ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు బ్యాంకర్లుగా, సైంటిస్టులుగా స్థిరపడ్డారని ఇదే ఒరవడిని ప్రస్తుత విద్యార్థులు కొనసాగించాలని ఆకాక్షించారు. సమాజంలో కామర్స్ విద్యను అభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సమజాంలో ఎవరైనా సరే చార్టెడ్ అకౌంట్స్ దగ్గరకు వెళ్లాల్సి ఉంటుందని, వారి పని చేసే అవకాశం కామర్స్ విద్యను అభ్యసించిన వారికి మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. శివ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మీపతి, వైస్. ప్రిన్సిపల్ ఎ. లింగయ్య, అధ్యాపకులు రోషన్ లతో పాటు పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ఎంపీడీవో బదిలీ

## -ఇంచార్జ్ ఎంపీడీవోగా ఎంపీవో ముత్యాలరావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎం.చంద్రమౌళి బదిలీ అయ్యారు. గత రెండు సంవత్సరాలుగా దుమ్ముగూడెం ఎంపీడీవోగా పనిచేస్తున్న చంద్రమౌళిను మణుగూరు ఎంపీడీవోగా బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దుమ్ముగూడెం ఎంపీడీవోగా ప్రస్తుతం ఎంపీవోగా పనిచేస్తున్న జీ.ముత్యాలరావుకు అదనపు బాధ్యతలను అప్పగించారు.

# ఛలో హైద్రాబాద్‌కు కార్మికులు తరలిరావాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని రైస్ మిల్ హమాలీ కార్మికులు చెన్నుపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వద్ద జరిగిన జనరల్ బాడీ సమావేశానికి నర్సా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హమాలీ కార్మికులకు కనీస కార్మిక చట్టాలు వర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వెల్ఫేర్ బోర్డు ఖచ్చితంగా ఏర్పాటు చయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు నాయకులు నేకరికంటి నాగరాజు, పారేల్లి సంతోషితోపాటు హమాలీ కార్మికులు సాయి, శ్రీను, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల యువజన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండల యువజన కార్యదర్శిగా నియమించబడిన బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం నరేందర్‌రెడ్డిని మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, యన్నం సత్యనారాయణరెడ్డి, రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తరాజు, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాల శెట్టి తిరుపతిరావు, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, మహిళ మండలి అధ్యక్షురాలు పులి శిరీష, ముఖ్య రాము, బాణాల రాంకోటయ్య తదితరులు పాల్గొన్నారు. నాపై మండల యువజన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పిన మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజుకి, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పెద్దలు చావా రామకృష్ణకి, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివావుకి, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎర్రుపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా నా వంతుగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, మండలంలో పార్టీని బలవంతమైన శక్తిగా నిలపండంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.




# పరిశ్రమల స్థాపనకు శిక్షణ అవసరం

## అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్

ఖమ్మం,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈ.డి.పి) శిక్షణ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులను వార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అందించే ప్రభుత్వ సర్టిఫికెట్స్‌ను అభ్యర్థులకు అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్‌లు అందజేశారు. శుక్రవారం ఐడిఓసి జనరల్ మేనేజర్ పరిశ్రమలశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యర్థులకు వారు సర్టిఫికెట్లను అందించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత పరిశ్రమలను నెలకొల్పేందుకు కావాల్సిన శిక్షణను, మహిళా అవగాహన, గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంధ సంస్థ వార్డ్స్ ఆధ్వర్యంలో ఖమ్మం, వైరా రోడ్డు స్కిల్ ఇండియా శిక్షణా కేంద్రం నందు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం ఇ.డి.పి శిక్షణ కార్యక్రమంలో విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్దులు వ్యాపారాలు స్థాపించడానికి కావాల్సిన అర్హతలు, సంబంధిత పత్రాలు గురించి వారు తెలియజేశారు. ఎల్.డి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణ పొందిన అభ్యర్థుల పరిశ్రమల స్థాపనకు బ్యాంకు సంబంధిత సబ్సిడీ రుణాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్స్ సంస్థ ప్రతినిధులు శిల్ప, సురేష్, రాంప్రసాద్,దానియేలు, రామకృష్ణ తదితరులు పాఒల్గన్నారు.

# ప్రియ దర్శిని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఖమ్మం,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం గురించి విద్యార్థులకు వివరించారు మీరు ఇచ్చే రక్తం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందర్నో రక్షిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో వక్త ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ మరియు రెడ్‌క్రాస్ సంయుక్తంగా పనిచేస్తే రక్తదాన కార్యక్రమం మరిన్ని ఫలితాలు ఇస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వ ఆస్పత్రి నుంచి డాక్టర్ బాబు, జిల్లా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.చంద్రమోహన్‌లు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వీరేంధ్రరావు, సెక్రటరీ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గోవర్దన్‌రావు, ముజీబ్ కనీర్వనర్, కళాశాల ప్రిన్సిపల్, వి. రామారావు, ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటింగన ఆఫీసర్ జి. విల్సన్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.






# అన్ని వర్గాల కార్మికులకు అండగా

## - మణుగూరు జడ్పీటీసీ పొశం నర్సింహరావు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:
అన్ని వర్గాల కార్మికుల సమస్యలు, సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని మణుగూరు జడ్పీటీసీ పొశం నర్సింహరావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో కత్తి రాము అధ్యక్షతన జరిగిన నాల్గోవ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ప్రతి యూనియన్‌లో మార్పులు చేర్పులు సహజమేనని, కార్మికులంతా అన్నదమ్ముల భావంతో విధులు నిర్వహించాలన్నారు. గత అధ్యక్షతనికి ఇచ్చిన ప్రోత్సాహమే నూతన కమిటీకి ఇవ్వాలని. ప్రభుత్వ విప్ రేగా అండదండలు ఎల్ల వేళలా ఉంటాయని, కార్మికుల సమస్యల పట్ల బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అనంతరం బొగ్గు ముఠా నూతన కమిటీని పార్టీ,యూనియన్ నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్. రాంబాబు, కార్యదర్శి జీ. నరసింహారావు, కోశాధికారిగా జీ. యాదగిరిని ఎన్నుకున్నారు. ఆయా యూనియన్ల, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తాం

## -టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:



సింగరేణి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను ఏరియా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం కేసీహెచ్‌పీని సందర్శించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఏరియా అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్‌రవూఫ్, కాపా శివాజి, అశోక్, రామారావు, బాలాజీ, ముత్యం, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన ముత్యాలమ్మ గుడి నిర్మాణం నిలిపివేయాలి

## -మణుగూరు ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్ వినతి పత్రం అందజేసిన నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:
మణుగూరు మండలం సమితిసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ పక్కనే ముత్యాలమ్మగుడి నిర్మాణం చేపడుతున్నారని వెంటనే గుడి నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోసలిస్టు పార్టీ, రజక సంఘం, పద్మశాలి సంఘం శాలివాహన సంఘాల ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బోయిళ్ల వెంకటేశ్వర్లు, కొమ్ము హుస్సేన్, రాజలింగు, కొండయ్య,కనకయ్య, బాబురావు, గురవయ్య, నర్సింహాంరావులతో పాటు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లు గోశాలకు దాన బస్తాల వితరణ

గణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు వేముల ప్రశాంత్ అశ్విని దంపతుల కుమారుడు వేదాక్షణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెండు దాన బస్తాలను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దానబస్తాలను అందజేసిన ప్రశాంత్ అశ్విని దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థులు లక్ష్యంతో శ్రమించాలి

## -మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:



విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించి సమాజంలో మంచి గుర్తింపును పొందాలని, విద్యార్థులు లక్ష్యంతో శ్రమించాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం డిగ్రీ పూర్తిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో చదివిన విద్యార్థులు అనేకమంది ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు.మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులు ఫైనలియర్ విద్యార్థులకు ప్రత్యేకంగా వీడ్కోల కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు అనిల్‌కుమార్, అనురూధ, మహమ్మద్ కరీం,రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వాని గద్దె దింపే వరకు పోరాటం చేయాలి

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:



తెలంగాణ ముఖ్యమంత్రి బీసీల ఓట్లతో గద్దెనెక్కి వారిని చిన్న చూపు చూస్తూ బర్రె,గొర్రెలు ఇస్తామని ఓట్లు వేయించుకొని బీసిలని మోసం చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వాని గద్దెదింపే వరకు బీసిలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావులు అన్నారు. శుక్రవారం మణుగూరు స్నేహ గార్డెన్‌లో జరిగిన బీజేపీమోర్చా సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో బీసి ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయకపోగా బీసి కుల వృత్తుల కోసం కార్పోరేషన్‌కు నిధులు ఇవ్వలేదని, బీసి విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోగా తెలంగాణ వస్తే బడుగు బలహీన వర్గాల స్థితిగతులు మారిపోతాయని, నమ్మిన వర్గాలను కేసిఆర్ దగా చేసారన్నారు. కేసిఆర్‌ను గదే దించే వరకు బీసిలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఇంచార్జీ పున్నం బిక్షపతి, శ్రీనివాస్‌గౌడ్, నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షులు లింగంపల్లి రమేష్,కుంజా రామకృష్ణ,నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ

చిట్యాల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన చేరి సంపత్ వీణవంక గణేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి పరామర్శించి ఓదార్చారు. అలాగే ఇటీవల తాడిచెట్లు పై నుండి పడి తీవ్ర గాయాలైన గుర్రం గట్టయ్య, అనారోగ్యానికి గురైన కనకం తిరుపతిలను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు చింతల రమేష్ కత్తి సంపత్, హరికృష్ణ జన్నె యుగేందర్, కిష్టయ్య, రాయమల్లు కిరణ్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కమిషన్ల కోసమే ఎక్సైజ్ దాడులు

టేకుమట్ల ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఎక్సేంజ్ అధికారులు కమిషన్ల కోసమే బెల్ట్ షాపులపై దాడులు చేస్తున్నారని బిజెపి మండల నాయకులు బట్టల మొగిలి మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో కల వైన్ షాపులు ఎక్కువ ధరలకు అమ్మిన పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు, బెల్ట్ షాపులకు అధికంగా ఇచ్చిన పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు ఇచ్చిన మధ్యమనే అమ్ముకునే క్రమంలో బెల్ట్ షాపులపై మామూళ్ల కోసమే దాడులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా పూలే అంబేద్కర్ జన జాతర

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:
హన్మ కొండ, మహాత్మజ్యోతి రావుపూలే డా.బిఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంగం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జన జాతర కార్యక్రమం పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో శుక్రవారం కేవిపిఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రో.ఏ.సీతారాంనాయక్ ఎమ్మెల్యే, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి సైల్కాబ్ బాబు ప్రముఖ అంబేద్కర్ వాది జెబి రాములు హాజరై మాట్లాడుతూ మన దేశంలో మైనార్టీగా ఉన్న శూద్రులు అస్పృషులు, మహిళలకు చదువు నెర్పించి నాగరికలుగా తీర్చిదిద్దిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే, అలాగే భారత రాజ్యాంగా నిర్మాత రిజర్వేషన్ల ప్రధాత కుల రహిత సమాజం కోసం తన తుదిశ్వాస వరకు కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బొట్ల చక్రపాణి, వంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, కంచర్ల కుమారస్వామి, ఎండి అలీ, జంపాల రమేష్, జయశ్రీ, నోముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఉచిత న్యాయ సహాయం

## - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
రైతులకు వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం (అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్)ను రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ తెలిపారు. రైతు వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాన్ని సుదిమళ్ల గ్రామ పంచాయతీ, ఇల్లెందులో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చట్టబద్ధంగా అందాల్సిన ఫలాలు, రైతు సాధికారతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ క్లినిక్‌లు పనిచేస్తాయని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం నుంచి శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటీర్లు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు రైతు సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పిస్తారని తెలిపారు. విత్తన చట్టం ప్రకారం ధృవీకరించిన కంపెనీ విత్తనాలను, పురుగు మందులను రైతులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సత్యప్రకాష్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి జె.మరియన్న, ఏడీఏ పి.వాసవీరాణి, ఏవో సతీష్, ఎల్.శ్యాంబాబు, పి.మాధవరావు, డీసీసీబీ డైరెక్టర్ జె.కోటేశ్వరరావు, హనుమారావు, బావ్‌సింగ్, అశోక్, అన్నపూర్ణ, న్యాయవాదులు ఎస్.సత్యనారాయణదొర, ఉమామహేశ్వరరావు, కీర్తి, కార్తీక్, కె.నారాయణ, పారా లీగల్ వాలంటీర్ ఖండేల్వాల్, రైతులు పాల్గొన్నారు.





# 30న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన టేకులపల్లిలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 30న శ్రీ సద్గురు మద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి 1693నకు సరియగు శ్రీముఖ నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమినాడు సజీవ సమాధి విష్ట వహించారు. అప్పటి నుండి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏటా ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది ఈ నెల 30నశ్రీ శుభకృత్ నామ సంవత్సర వైశాక మాస శుద్ధ దశమి అదివారం రోజు 330వ బ్రహ్మంగారి ఆరాధన నిర్వహించనున్నారు. టేకులపల్లి బ్రహ్మంగారి ఆలయంలో కొన్ని సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నెల 30న సుప్రభాత సేవ, మంగళ తోరణం, జెండా ఆవిష్కరణ జెండా ఊరేగింపు శాంతి పఠనం, గణపతి పూజా, పుణ్యాహవచనం, కంకణదారుణ, స్వామి వారికి ఆరాధన, అభిషేం, అర్చన, మండపారాధన, నైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పం, మంగళహారతి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం మేళ తాళాల నడుమ మహావైభవంగా ఊరేగింపు కార్యరకమం ఉటుందన్నారు. టేకులపల్లి మండలంలోని భక్తులందరూ ప్రతి ఒక్కరూ ఆరాధన మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటి నిర్వాహకులు కోరారు.

# ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణ పనుల్ని పరిశీలించిన చైర్మన్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మావ వ్యర్థాల శుద్ధికరణ కేంద్రం (ఎఫ్ఎస్‌టిపి) ప్లాంట్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ అంకుషావలిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోనే మొదటి మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటు ఇల్లెందు మున్సిపాలిటీలోనే ఏర్పాటు చేశామన్నారు. వ్యర్థం అర్థం తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న మన వ్యర్థాల శుద్ధికరణ ప్లాంట్ ప్రారంభానికి



సిద్ధమైందన్నారు. ప్లాంట్ ఏ విధంగా పనిచేస్తదో అక్కడి స్పిందిని అడిగి తెలుసుకున్నారు. పురపాలక శాఖా మంత్రి కేటీఆర్, సీడీఎంఎ కమీషనర్ అరవింద్‌కుమార్, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చొరవతో జిల్లాలో మొదటి ఎఫ్ఎస్‌టీపీ ప్లాంటు మున్సిపాలిటీలో ఏర్పాటు



చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వ్యర్థంతో అర్థం తెచ్చేందుకు, అంటు రోగాలు ప్రబలకుండా ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని తెలిపారు. పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ ఎక్కడ నిండినా వెంటనే పురపాలక సంఘానికి సమాచారం ఇస్తే చాలని చైర్మన్ తెలిపారు.

## ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వారి కూలి డబ్బులు అందించడం లేదని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా ఉండటం లేదని, తాగునీరు, మెడికల్ కిట్లు, గడ్డపారలు, పారలు, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. ఆ సంఘం సమావేశంలో శుక్రవారం ఇల్లెందులోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాయిని రాజు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తుందని, బడ్జెట్లో తక్కువ కేటాయింపులు చేయడం ద్వారా ఈ పథకాన్ని చాపకింద పెట్టుటకు కుట్రలు పన్నుతున్నట్లు అర్థమౌతుందని, వ్యవసాయ కూలీలు పేద ప్రజలు తమ ఉపాధిని



కాపాడుకొనేందుకు ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో మే 3న అన్ని మండల కేంద్రాల్లో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల ఉపాధి హామీ అధికారులకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, పూనెం కుమార్, బొర్రా వెంకన్న, తెల్లం రాజు, నూప భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ

*కల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*
ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 138వ మేడే పోస్టర్‌ను ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా నాయకులు ఏ. వెంకన్న శుక్రవారం ఆవిష్కరించారు. అకార్మికుల కనీస వేతనాలు పెంపుదలకై, పనిగంటల తగ్గింపునకై చట్టాల సవరణను వ్యతిరేకించాలని 138వ మే దే కార్యక్రమం ఘనంగా జరపాలని ఐఎఫ్‌టియూ ఖమ్మం జిల్లా నాయకులు ఏ. వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో కె. వుల్లారావు, ఎం.సీతారాములు, బి. సత్యం, నరసింహారావు, లాజరు, కృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## టేకులపల్లి ఎంపీడీవో బదిలీ

*టేకులపల్లి, ప్రభాతవార్త:*
టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న దుద్దుకూరి బాలరాజు నేటి వరకు పనిచేసి బదిలీపై ఇల్లందు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. టేకులపల్లి ఎంపీడీవోగా 2021 జూలై 14న పదవి బాధ్యతలు చేపట్టి నేటి వరకు పనిచేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు సిబ్బందికి మండల ప్రజలకు అభినందనలు తెలిపారు. టేకులపల్లి ఎంపీడీవోగా మణుగూరులో పనిచేస్తున్న కె.వీరబాబు బదిలీపై వస్తున్నట్లు తెలిపారు.

## ఇల్లెందు, ఎంపీడీవో బదిలీ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు ఎంపీడీవో బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ ఉత్తర్వులను జిల్లా పాలనాధికారి అనుదీప్ దురిశెట్టి జారీ చేశారు. ఇల్లెందు ఎంపీడీవోగా పనిచేస్తున్న బి.అప్పారావు, పాల్వంచకు బదిలీ అయ్యారు. ఇల్లెందుకు టేకులపల్లి ఎంపీడీవోగా పనిచేసే డి.బాలరాజు నియామకమయ్యారు. టేకులపల్లి ఎంపీడీవోగా మణుగూరు ఎంపీడీవో పనిచేసే కె.వీరబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ముఖ్యమంత్రిని కలిసిన దిండిగాల

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రితో ఉద్యమ జ్ఞాపకాలను పునర్చన చేసుకున్నామని దిండిగాల తెలిపారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలు కూడా ఉన్నట్లు తెలిపారు.

## సమ్మర్ డ్యాన్స్ కోచింగ్ కరపత్రం ఆవిష్కరణ



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*
ఇల్లెందు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న బ్లూ మూన్స్ డ్యాన్స్ స్టూడియోలో సమ్మర్ క్యాంప్ డ్యాన్స్ కోచింగ్



కరపత్రాలను ఇల్లెందు సీఐ కరుణాకర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు ముద్రగడ వంశీలు శుక్రవారం ఆవిష్కరించారు. వేసవిలో చిన్నారులకు ఇలాంటి వాటిపై దృష్టి పెడితే చదువుతో పాటు డ్యాన్స్ కూడా వస్తుందని సీఐ తెలిపారు. దీనితో వేసవిలో సమయం వృధా చేసుకోకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు మీడియా మిత్రులతో పాటు బ్లూ మూన్స్ డ్యాన్స్ స్టూడియో మాస్టర్స్ శ్యామ్ పొదిల, అరుణ్, పవన్‌కల్యాణ్, శశి పాల్గొన్నారు.

# నేడు జవహార్ నవోదయ ప్రవేశ పరీక్ష



### ఉమ్మడి జిల్లాలో పరీక్ష వ్రాయనున్న 4,344 మంది విద్యార్థులు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
జవహార్ నవోదయ పాఠశాలల్లో 2023-24 విదా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి అర్హత పరీక్ష నేడు జరగనుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాల్లో కేటాయించబడిన 19 పరీక్షా కేంద్రాలలో 4344 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో 3148 ఆంగ్ల మాద్యమంలోనూ, 1184 మంది తెలుగు మాద్యమంలోనూ, 12మంది హిందీ మాద్యమంలోనూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. నేటి ఉదయం 11.30నిమిషాలకు ప్రారంభం కానున ౖ ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్‌లు ఇప్పటికే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పొందినారు. మండల విద్యాశాఖ అదికారుల పర్యవేక్షణలో నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వాహకులైన సెంటర్ లెవల్ అబ్జర్వర్, పరీక్షా కేంద్రానికి కేటాయించబడిన చీఫ్ సూపరింట్‌డెంట్‌ల ఆధ్వర్యంలో ఈ పరీక్షు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం విద్యా సంవత్సరం 5వ తరగతి చదువిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి: ఎంఇఓ పి కృష్ణయ్య:**
నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట మండలంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయబడిందని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలకు చెందిన 189 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరౌతారని మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య తెలిపారు. పరీక్షలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని అన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రం వద్ద హాజరవ్వాలని కోరారు.

# అయ్యప్ప ఆలయానికి మహర్ధశ



*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
ఆలయాలను నిర్మించడం అంతకష్టమైన పనేమీ కాదు, వాటిని నిర్వహించే పాలకులు లేనప్పుడు ఆలయాల అభివృద్ధి శూన్యంగా మారుతుంది. వాటి వలన గ్రామాలకు అరిష్టాలు వ్యాపిస్తాయని వేదపండితులు చెప్పేమాట.ఐతే ఆలయాలను నిర్వహించడమంటే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్న కార్యక్రమం. ఎంత చేసినా, ఏమి చేశారు అంటూ విమర్శకులు విమర్శిస్తూనే ఉంటారు. అటువంటి వ్యయ ప్రయాసలను ఎదర్కొంటూ అంతంత మాత్రం ఆదాయవనరులున్న మండల అయ్యప్పస్వామి ఆలయం నేడు నిత్య నైవేధ్యాలకు ఎదరుచూపులు చూడాల్సి వస్తుంది. ఇప్పటివరకు గ్రామపెద్దలు ,మందలపల్లి గ్రామస్తులు కొందరు ఆలయ అభివృద్ధికోసం పాటుపడ్డారు. ఎంతవరకని చేయగలుగుతారు...? ఎలా చేయాలి...? అని ఆలోచన చేసే సమయంలో ఉత్సాహవంతులకోసం ఆలయకమిటీ పెద్దలు ఎదరుచూపులు చూస్తున్న సమయంలో సాక్షాత్తుగా అ అయ్యప్ప స్వామియే ఇప్పుడు ఒక కమిటీ చైర్మన్ ను పంపించారని భక్తులు సంతోషపడుతున్నారు. ఇప్పుడు నూతనంగా ఎన్నుకోబడ్డ ఆలయ కమిటీ చైర్మన్ గతంలో గొర్రెగుట్ట ఆలయాభివృద్ధికి విశేషకృషిని అందించారు. ఇతని రాకకంటే ముందు గొర్రెగుట్ట ఆలయం స్థానికులకు అంత బాగా పరిచయం లేనప్పటికీ , అందరితో కలివిడిగా మాట్లాడగలిగే వ్యక్తి, అవసరమైతే తనకున్న ఆర్థిక ఆవాదేవీలతో ప్రస్తుత కార్యక్రమాలను ఎటువంటి ఆటంకం లేకుండా ముందుకు తీసుకువెళ్ళే వ్యక్తిగా ఇప్పటికే పలువురి మన్ననలు పొందారు. ఒక వైపు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా తమ సామాజిక వర్గ ప్రజలకు, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తూనే గ్రామంలో పలు శుభకార్యాలకు తమ వంతు ఆర్థిక చేయూతనందిస్తూ పలువురికి నోట్లో నాలుకల చేరువయ్యారు. మంచి ముహూర్తం చూసుకొని ఆలయకమిటీ చైర్మన్ హోదాలలో భాద్యతులు స్వీకరించిన పిదప మరిన్ని అబివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన అభిమానులు, అయ్యప్ప స్వాముల భక్తులు వివరించారు. కార్తీకమాసంలో స్వామి మాలలు ధరించే భక్తులకు కూడా ఈ సంవత్సరం నుండి కొన్ని ప్రత్యేక షరతులు ఉంటాయని, గ్రామపెద్దలు, భక్తులు ఆలయకమిటీ అబివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నూతన చైర్మన్ పదవీభాద్యతలు స్వీకరించిన అనంతరం ఆలయం అబివృద్ధి చెందుతుందని భక్తులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*



కంటి చూపు అనేది మనిషికి ఎంతో అవసరమని, కంటి చూపు కోసం ప్రభుత్వం కంటి వెలుగుపథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటిఅద్దాలను పంపిణీ చేస్తుందని యంపిపి సున్నం లలిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని సర్పంచ్ బోడా పద్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిభిరంలోకంటి పరీక్షలు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని పంచాయతీలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, యంపిటిసి కృష్ణారెడ్డి, కంటి వెలుగు సూపర్వైజర్‌నాగేశ్వరరావు, సెక్రటరీ ఖాదర్, సిబ్బంది శ్రీకాంత్, సతీష్, శ్రీహారిక, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి విఓఎల భిక్షాటన



*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*
తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ ఐకెపి విఓఎలు చేస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. కాగా శుక్రవారం విఓఎలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద,దుకాణ సముదాయాల వద్ద భిక్షాటన చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఐకెపి విఓఎలు మాట్లాడుతూ ప్రభుత్వం విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులను సిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత 20ఏళ్ళుగా పనిచేస్తున్న మాకు ఇప్పుడు ఇస్తున్న వేతనంతో ఎటూ చాలక ఇబ్బంది పడుతున్నామని అధికారులు, ప్రజల వద్దకు వెళ్ళి విఓఎలు తమ గోడును వెలిబుచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేవతి, షాహీనా,బుజ్జి, శివకుమారి,సుజాత పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



*దమ్మపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని లచ్చాపురం, గుత్తవారిగూడెం, పట్వారిగూడెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర టిడిపి హయాంలో ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, చరమల్ల శ్రీనివాసరావు, రాయల పుల్లారావు, సొసైటీ డైరెక్టర్ ఘట్టం ఎర్రప్ప, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజలు



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ వాసవి మాత 48వ జన్మదిన వేడుకలలో భాగంగా ఆలయంలో అమ్మవారికి అలంకరణ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహావచనము. రుత్వాకరణ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, మండపారాధన, రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు జరిపారు. అదే విధంగా మూలవిరాట్లకు 108 నదీ జలములతో పంచామృతాభిషేకములు నిర్వహించారు. పురోహితులు సత్యమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపారు. అమ్మవారి జన్మదినోత్సవం పురష్కరించుకొని శని, ఆదివారాల్లో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయని భక్తులు పాల్గొనాలని దేవస్థానం అధ్యక్షులు కోరారు.

## సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం కొత్తగూడెంలో మే 3వ తేదీ నుండి జరిగే సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఓ మధుసూధనరాజు ఓ ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. జిల్లాలో అంగవైకల్యం గల వారు వైకల్యం అనగా శారీరక వైకల్యం, గుడ్డి, మూగ, బుద్దిమాన్యం లాంటి లోపాలు ఉన్న వారు వైకల్య నిర్ధారణ కొరకు మే 3, 10, 17, 24, 30 తేదీల్లో కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో జరిగే సదరం శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. ఇందుకు గాను దివ్యాంగులు ముందుగా మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని డిఆర్‌డిఓ పేర్కొన్నారు.

## వినాయకపురంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో శుక్రవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా గ్రామంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న 27వ వార్షిక ఆరాధనోత్సవంలో భాగంగా పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆరాధన, భజన కార్యక్రమాలను జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ముచ్చర్ల లక్ష్మినారాయణ, ఆలయ ప్రెసిడెంట్ శ్రీగల సోమలింగాచారి, శ్రీరాముల వెంకటరత్నాచారి, ఆలయ అర్చకులు శ్రీరాముల నిరంజన్ చారి, ఈశానందచారి, మారుతి సత్యనారాయణ, శింగలదేవి రాము, రమేష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటనతో నిరసన చేస్తున్న గ్రామదీపికలు

*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 28 ప్రభాతవార్త :*
రోజుకో విధంగా నిరసనలు తెలియజేస్తూ ప్రభుత్వ తీరును ఎండగడుతున్న మండలానికి చెందిన గ్రామదీపికలు శుక్రవారం మరొక కోణంలో నిరసన వ్యక్తం చేశారు. మండల గ్రామదీపికల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ ఇప్పటివరకు కళ్ళకు నల్లని వస్త్రాలు కట్టుకొని, మౌనదీక్షలు చేస్తూ, రోడ్లను శుభ్రపరుస్తూ, ఇలా అనేక వి దాలుగా నిరసన చేసిన గ్రామదీపికలు నేడు వింతగా బిక్షాటన చేపట్టారు. న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అందుకే ఎలా బ్రతకాలో తెలియక గౌరవంగా బిక్షమెత్తుకొని తమ కుటుంబాలను పోషించుకుంటామన్నారు. ఇప్పటివరకు సెర్ఫ్ ఉద్యోగుల మాటలు విని చాలీ చాలని జీతాలతో తమ విధులను నిర్వహించామన్నారు. రోజుకి ఉపాది పనికి వెళ్ళే నిరక్ష్యరాస్యులకు కూడా 250రూపాయల వరకు గిట్టుబాటు అవుతుందన్నారు. ఇటీవల కొన్ని శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జీతాలు గౌరవవేతనంగా పెంచారని, పనిచేసే మాకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో పుణ్యావతి, వెంకటలక్ష్మి, నాగమణి, భద్రమ్మ, బేగం, పార్వతి,జ్యోతి,మాధవి,సుశీల ,లిల్లీపుష్ప తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు కనీస వేతనాల పెంపుదలకు పోరాడదాం

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త):

కార్మికులకు కనీస వేతనాల పెంపుదలకై, సామాజిక భద్రతకై పనిగంటల తగ్గింపుకై పోరాడదామని, ఐఎఫ్‌టియు వైరా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే 138వ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ లాల్‌మియా మాట్లాడుతూ తిండి తింటే కండగలదోయ్, కండగలవాడే మనిషోయ్, ఇసురుమనే మనుషులుంటే దేశమే గతి బాగుపడునోయ్ అన్నాడు మహాకవి, ప్రపంచ కార్మికులారా ఏకంగా కావాలని నివాదం చేశారు. 1886 మే చికాగో పోరాటం 8గంటల పని విధానాన్ని సాధించిందని, కాని నేడు పనిగంటలు 12కు పెంచడం అంటే రాతియుగంలోకి పోవడమే అని, 138 సంవత్సరాల క్రింద గల విజ్ఞానం నేటి కాలానికి చాలా తేడా ఉందనానరు. 44 కార్మిక చట్టాల రద్దు లాంటి చర్యలకు దిగారని, ప్రధానంగా బిజెపి 2014 అధికారం వచ్చిన దగ్గర నుండి కార్మిక చట్టాలను మొత్తాన్ని తుంగలో తొక్కుకుంటూ పెట్టుబడిదారులకు ఊడగం చేసే చట్టాలను తీసుకొస్తున్నటువంటి పరిస్థితి ఈనాడు భారతదేశంలో కొనసాగుతుందన్నారు. దేశంలో అసంఘటిత రంగ కార్మికులు దాదాపుగా 40కోట్లు పైగా ఉన్నారని అనానరు. ప్రభుత్వాలు ప్రజల క్షేమాలను గాలికొదిలేసి రేషన్ షాపుల ద్వారా ఇచ్చే సరుకులు తగ్గించడం ఉచితాల పేరుతో సబ్సిసడీల కోతను లాంటి ప్రజావ్యతిరేక విధానాలను పాలకులు కొనసాగిస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం బ్యాంకులో విలీనం పేరుతో లక్ష కోట్ల రుణాలను బడా పారిశ్రామికవేత్తలకు అందించారనానరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021 పిఆర్‌సి నివేదికలో కనీస వేతనం బేసిక్ రూ.19వేలుగా నిర్ణయించిందని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు రెగ్యులేషన్‌కే



ఉద్యమిద్దామని, విద్యుత్ ఆర్డినెన్‌కో సర్వీస్ రూల్స్ అమలు చేయాలన్నారు. మేడే 138వ దినోత్సవం కార్మికుల హక్కుల కోసం వారి జీవిత భద్రత కోసం పోరాటాల దినముగా జరపాలని, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు పిలుపునిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనుబంధ సంఘం ఐఎఫ్‌టియు నాయకులు ముళ్ళపాటి వెంకటేశ్వర్లు, పులి వీరభద్రం, బి.దుర్గారావు, కృష్ణ, రాజేష్, రాంబాబు, ఖాదర్, శ్రీను, ముత్తయ్య, కొండ శ్రీను, ఉపేందర్ తదితరులు

## కౌలు బకాయిలు చెల్లించకపోతే సాగు చేయవద్దు

**-దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ భేల్ సింగ్**

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28

దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి కౌలు సాగు చేస్తున్న రైతులు పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే సాగు చేయవద్దని దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ భేల్‌సింగ్ అన్నారు సింగరేణి మండలం గుంపెళ్లగూడెం, గోవింద తండా, గేటు కారేపల్లి గ్రామాలలో శుక్రవారం కౌలు బకాయి రైతులను కలసి త్వరగా చెల్లించాలని కోరారు. మండలంలో అనంతరామయ్య ట్రస్టుకు సంబందించి ఉసిరికాయలపల్లి, గేటు కారేపల్లి, మాదారం, గోవిందుతండా,చిన్న కట్టుగూడెం గ్రామాలలో దేవాలయభూములు ఉన్నాయన్నారు సుమారు 900 ఎకరాలకు పైగా భూమిని రైతులు కౌలు సాగుచేసుకుంటున్నారని చెప్పారు. కాగా గుంపెళ్లగూడెం, గోవిందుతండా, మేకలతండా, గేటుకారేపల్లి గ్రామాలలో కొందరు రైతులు కౌలు బకాయిలు చెల్లించడం లేదని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన కౌలును చెల్లించకపోతే వేలం ద్వారా వేరొకరికి అందజేస్తామన్నారు దేవాదాయ శాఖ సిబ్బంది గత మూడు సంవత్సరాలుగా పలుమార్లు షోకాజు నోటీసులు ఇచ్చినా సంబందిత రైతుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు మే 17, 18, 19 తేదీలలో గుంపెళ్లగూడెంలో భూములకు సంబందించి సర్వేలు నిర్వహిస్తామని



పేర్కొన్నారు పెండింగ్ బకాయిలు చెల్లించిన తరువాత మాత్రమే భూములు సాగుచేసుకోవడానికి అర్హులన్నారు దేవాదాయ శాఖ భూములకు సంబందించి శాశ్వత కట్టడాలు కట్టవద్దని భూములు అమ్మకాలు, కొనుగోలు చేసినా నేరమని సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఓ వేణుగోపాలాచార్యులు, సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, వర్షా సాయికుమార్, పి నారాయణ, పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో లక్ష్మణ్‌కు అవార్డు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28



సింగరేణి మండలం మాణిక్యారం గుడితండాకు చెందిన లావుడ్యా లక్ష్మణ్‌కు సిగ్మా అకాడమీ ఆటోగ్రఫీ హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియం సాంస్కృతిక శాఖ భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డును అందజేసారు. లక్ష్మణ్‌కు ప్రముఖ ఫోటోగ్రాఫర్ సాప్‌కు చెందిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ హానర్ సాలార్‌జంగ్ మ్యూజియం డైరక్టర్ ఎ నాగేందర్‌రెడ్డి అందజేసారు ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎంసి శేఖర్, కె జనార్దన్, ప్రొఫెసర్లు మధుకర్, కమల్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన విజయాభాయి



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28

పోలంపల్లి, బాగ్యనగర్ తండా గ్రామాలలో శుక్రవారం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, ఎంఎల్ఏ అభ్యర్థి బానోతు విజయాబాయి పర్యటించారు. పొంగులేటి అనుచరులు జర్పుల ధోనీ ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుని పొంగులేటి అభిమాని బాబా ఇటీవల హార్ట్ సర్జరీ కావటంతో అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్, ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధిని పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28

సింగరేణి కాలరీస్ యాజమాన్యం పోలంపల్లి పంచాయతీ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు దారావత్ బద్రునాయక్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం మాట్లాడుతూ సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీలో ఉస్మాన్ సిట్ పేరుతో రాష్ట్రంలో మొట్టమొదటి బొగ్గుగని ప్రారంబించినట్లు చెప్పారు అయితే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచటం మాత్రం సింగరేణి సంస్థ విస్మరించిందని తెలిపారు పూర్తి మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ పంచాయతీలో 1800 జనాభా ఉండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు చెప్పారు 2013 నుండి 2018 వరకు అరకొర నిదులు కేటాయించి సింగరేణి సంస్థ చేతులు దులుపుకుందన్నారు. గత సంవత్సర కాలంలో సింగరేణి ప్రభావిత పంచాయతీలకు నామ మాత్రం సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు ఈ ప్రాంతంలో బోర్లు కుంగిపోవడంతో పాటు నీటి సమస్య ఉన్నా సింగరేణి సంస్థ మాత్రం ఆర్ ఓ ఆర్ వాటర ప్లాంట్లు, యువకులకు ఉపాధి కల్పించటంలో విఫలమైనట్లు చెప్పారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజనులను న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో అజ్మీర సంపత్,సరిత, సుమన్, సరస్వతీ, స్వామి,వీరన్న, లక్ష్మణ్, కృష్ణ, జర్పుల కిషన్, భద్రు, వీరు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

వైరారూరల్, ఏప్రిల్28,(ప్రభాతవార్త):

వైరా మండలం వల్లాపురం గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యశాల శుక్రవారం ప్రభుత్వ పాఠశాల నందు డాక్టర్ హెచ్.కోక్యా ఆధ్వరనయంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ కరదీపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది, ఆశా వర్కర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతిఘటన పోరాటలలో మహిళలదే కీలక పాత్ర



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28

ప్రజాసమస్యలు పాలకుల విదానాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో మహిళలు కీలక పాత్ర వహించారని ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. 3 జిల్లాల రాజకీయ శిక్షణా తరగతుల్లో శుక్రవారం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో మహిళల పాత్ర అనే అంశంపై మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమం నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదన్నారు భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన అనేక పోరాటాల్లో అనేకమంది మహిళలు తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేసారు దేశంలో పాలకులు అనుసరిస్తున్న తప్పుడు విధానాలు చట్టాల వల్ల మహిళలపై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పోరాటాలుచేసిన పలితంగా ఆదివాసీ లు, గిరిజనులు, దళితులు మౌలిక పరమైన వసతులను పొంది సాధారణ జీవితం జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు గాదె రూఫ్సీ నిర్మాణం పని విదానం, రాష్ట్ర కార్యదర్శి అందె మంగ మూడ నమ్మకాలు అనే అంశంపై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో లక్ష్మక్క, వై జానకి, ఉమ, కవిత, ఎన్డీ మండల కార్యదర్శి వై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

వైరా, ఏప్రిల్28,(ప్రభాతవార్త):

వైరా 1వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ మరికంటి దేడికుమారి ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయలక్ష్మి, ఆప్తాల్మిక్ టెక్నీషియన్ మాధురి, మద్దెల రవి, మరికంటి శివ, చింతపల్లి బుజ్జి, దేవుళ్ళ శ్రీరాములు, పుల్లూరు నాగేశ్వరరావు, లాలయ్య, వసంతరావు, కన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు స్వచ్ఛంధ సంస్థ చేయూత

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28



సింగరేణి మండలం గాదెపాడుకు చెందిన బూక్యా సంతునాయక్‌కు మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేసారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంతునాయక్, 2021లో జరిగిన ప్రమాదంలో మంచానికే పరిమితమై ఎలాంటి పని చేసుకోలేని స్థితిలో ఉన్నాడు. కుటుంబపోషణ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న క్రమంలో మార్పు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, ఆరోగ్య వివరాలు తెలుసుకుని ఆర్థిక సాయం అందజేసారు ఈ కార్యక్రమంలో గుడిమెట్ల వెంకట రోషన్, దంతాల మణి, ఉష,సితార, పద్మా,మూనీల,బాను, రమిజ, నాగరాణి, సీత,దరిపెల్లి నాగమణి,భరత్, జయ , వాసు రామకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 28

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించేంతవరకు చేస్తున్న నిరవదిక సమ్మె ఆగదని ఆ సంఘ అధ్యక్షులు బూక్యా తిలక్ కిషోర్ అన్నారు. కారేపల్లి ఎంపిడివో కార్యాలయం ముందు సింగరేణి మండలానికి చెందిన 35మంది కార్యదర్శులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయడంతో పాటు జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేసారు పంచాయతీలలో నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న మా సమస్యను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులు సురేష్, మండల కమిటి సభ్యులు, ఔట్ సోర్స్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌లు చేసే బాధ్యతను సర్పంచ్ నెరవేర్చారు: సీఐ ప్రశంసలు

*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

పోలీస్‌లు చేసే బాధ్యతను సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి భుజస్కందాలపై వేసుకుని సీసీ కెమెరాలకు నిధులు సమకూర్చటం అభినందనీయం అని వైరా సీఐ తాటిపాముల సురేష్ కొనియాడారు. లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం సీసీ కెమెరాలను వైరా సీఐ సురేష్ ప్రారంభించిన అనంతరం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు అడిగిన వెంటనే నిధులు సమకూర్చి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సర్పంచ్ చూపిన కృషి అమోఘం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్‌కు ఋణపడి ఉండాలని ఆకాంక్షించారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా దొంగల కంటే ముందుగా గోడ దూకే వారికి ఇబ్బంది కలిగే అవకాశం ఉందని తద్వారా చిలిపి పనులకు కూడా అవకాశం ఉండదని గుర్తుచేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నా, చేసుకోకపోయినా పోలీస్‌లకు వచ్చే నెల నెలా వేతనాలు మాత్రం ఆగవని, ప్రజలు జవాబుదారీగా అలజడులు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితుల్లో ఉందన్నారు. ఎస్సై పి. సురేష్ మాట్లాడుతూ మూడు వేల సీసీ కెమెరాల ద్వారా 30 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల నుండి విరాళాలు సేకరించే ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డిని సీఐ, ఎస్సైలు, ఎంపిపి ఘనంగా సన్మానించగా సర్పంచ్ కూడా సీఐ, ఎస్ఐ, ఎఎస్ఐలను సన్మానించారు.





# నేడు గంగారంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహా ఆవిష్కరణ

*సత్తుపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని బి. గంగారంలో నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీస్‌ల శాఖల మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఉదయం 10.గంటలకుఉ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరులో ఉదయం 9.గంటలకు కల్లూరులోని గ్రీన్ ఫీల్డ్ మినీ ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన అనంతరం 10 గంటలకు గంగారంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు బండి. పార్థసారథిరెడ్డి, వద్ది రాజు రవిచంద్ర, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు సుధన్, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా డీసీసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంలు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు.



# కంటి వెలుగు పేదలకు వరం లాంటిది



*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

కంటి వెలుగు కార్యక్రమం పేదలకు ఎంతో దోహదపడుతుందని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామస్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ముత్తారెడ్డి, వైద్యులు, ఎంపిడిఓ బి.రవీంద్రారెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## మే డేను జయప్రదం చేయండి

*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాదిరి రమేష్ పిలుపు నిచ్చారు. మన్నేపల్లి రామారావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ మే డే సందర్భంగా మే 1 నుండి 7వ తేదీ వరకు వారోత్సవాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్ వలి, పులి కృష్ణయ్య, షేక్ నన్నే సాహెబ్, సత్తెనపల్లి నరేష్, ముచ్చింతల చెన్నయ్య, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జీఓ 58, 59 గడువును పెంచాలి

*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

జీఓ 58, 59 గడువును పెంచాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీఓల గురించి ప్రజలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ఎలానో తెలియదని అన్నారు. ఈ జీఓ మే 30 దాకా పొడగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## మే డే పోస్టర్ ఆవిష్కరణ



*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

138వ మే డేకు సంబంధించిన గోడ ప్రతులను శుక్రవారం తల్లాడ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌ల రద్దుకే పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ మే డేను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమణ, తల్లాడ బ్రాంచి కమిటీ అధ్యక్షులు సిహెచ్. రవి, కార్యవర్గ సభ్యులు సీహెచ్. నరేష్, రామకృష్ణ, దుగ్గిదేవర రాఘవరావు, గురవయ్య, నాగయ్య, వెంకటి, కాజ్మియా ఏసు, కృష్ణయ్య, జూపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మట్టా పరామర్శ

**కల్లూరు:** కొత్త బోడిమల్లి గ్రామానికి చెందిన బొగ్గుల శ్రీనివాసరెడ్డి దశదిన కర్మకు శుక్రవారం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



*సత్తుపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ నందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కిష్టారం మేనేజర్ గుడిగం రామకృష్ణ ప్రారంభించగా, డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో శింగరేణి ప్రభావిత గ్రామమైన కిష్టారం, అంబేద్కర్ నగర్ కాలనీకి చెందినటువంటి ప్రజలు హాజరై బీపీ,షుగర్ వంటి పరీక్షలు చేయించుకొని వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. కొత్తగూడెం ఇంచార్జి జీఎం. ఎన్. సుధాకర్‌రావు ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మేనేజర్ రామకృష్ణ తెలిపారు. అంబేద్కరన నగర్ నందు సింగరేణి సేవా సమితి వారిచే రెండు నెలలుగా కొనసాగుతున్న కుట్టు మిషన్ తరగతులను మేనేజర్ బుడగం రామకృష్ణ పరిశీలించారు. అనంతరం కిష్టారం ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు మరియు మహిళల బృంధం మేనేజర్ రామకృష్ణను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెట్టుమాట రేణుకా ఈశ్వర్, కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ, సంక్షేమ అధికారి విజయ్ సంధీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి తలంబ్రాల బుకింగ్‌లో సత్తుపల్లి డిపో టాప్



*సత్తుపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవ ముత్యాల తలంబ్రాలు ఆర్టీసీ ద్వారా పంపిణీ చేయడానికి ఆ సంస్థ ముందుకు రావడంతో ఖమ్మం రీజియన్‌లో సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఈ తలంబ్రాల బుకింగ్‌లో మొదటి స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో వై. నర్సింహారావు, కిన్నెర ఆనందరావు, రెండవ స్థానంలో ఎన్. సునితలు నిలిచారు. వీరికి సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ఖమ్మం రీజనల్ మేనేజర్ ప్రభులత ప్రశంసా పత్రాలను అందజేశారు.

## 29న క్రీడల శాఖ మంత్రి పర్యటన

*సత్తుపల్లి, ప్రభాతవార్త:*

ఈనెల 29న సత్తుపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మాత్యులు డా. వి. శ్రీనివాస్ గౌడ్ పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్లూరులో ఉదయం 9. గంటలకు ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవం, వేంసూరు మండలం, వెంకటాపురంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3. గంటలకు సత్తుపల్లిలోని గంగారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు బండి. పార్థసారథిరెడ్డి, వద్ది రాజు రవిచంద్ర, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు సుధన్, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా డీసీసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంలు పాల్గొంటున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

## కొత్తపల్లికి ఉగాది పురస్కారం

*కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



కామేపల్లి పిహెచ్‌సిలో పార్మాశిష్టుగా పనిచేస్తున్న కొత్తపల్లి కృష్ణారావు జాతీయ స్ధాయి సాహితీ ఉగాది పురస్కారంకు ఎంపికయ్యారు.తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్వీ ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో హైదరాబాద్ పఠాన్ చెఋవులోని జీహెచ్‌ఎంసీ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 30న ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్న జాతీయ స్ధాయి సాహితీ సంబురాలలో ఖమ్మం పట్టణానికి చెందిన కవి,మిమిక్రీ కళాకారుడు అయిన కొత్తపల్లి కృష్ణారావుకి ఉగాది పురస్కారం 2023ను అందజేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా కృష్ణారావుకి ఉగాది పురస్కారం అందజేయనున్నారు.సుమారు 750మంది కవులలో 116మంది కవులకు జాతీయ స్ధాయిలో ఉగాది పురస్కారం ప్రకటించారని తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు పీఆర్‌ఎస్‌ఎస్‌ఎన్ మూర్తి, ఎస్వీ ఫౌండేషన్ అధ్యక్షులు మోటూరి నారాయణరావు శుక్రవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర యువజన, సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, గజల్ మాస్ట్రో, గజల్ శ్రీనివాస్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.

## రైతుల సంక్షేమానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లీనిక్‌లు

### కేసుల విషయంలో రాజీయే రాజమార్గం

### సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా

*కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

అందరికి అన్నం పెట్టే రైతులకు నిత్య జీవితంలో ఎదురయ్యే న్యాయపరమైన సందేహాలను తీర్చుడానికి వారికి ఉచిత రీతిలో సలహాలు




అందించడానికి అగ్రి లీగల్ ఎయిడ్ క్లీనిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్ధ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా తెలిపారు.ముచ్చర్లలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను శుక్రవారంన్యాయమూర్తి ప్రారంభించారు. ఏడిప ఏ.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్ధ చట్టాన్ని వివరిస్తూ న్యాయమూర్తి న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించటం, లోక్ అదాలత్ నిర్వహించటం, ఉచిత న్యాయ సహాయాన్ని అర్హులకు అందించటమే ధ్యేయంగా న్యాయ సేవా సంస్ధలు పనిచేస్తున్నాయన్నారు.శాసన నిర్మాణ సంస్ధలు చేసే చట్టాలు గెజిట్‌లో ప్రచురించగానే అవి అందరికీ తెలుస్తాయని చట్టం భావిస్తుందని ,కాబట్టి చట్టం నాకు తెలియదనే విషయాన్ని చట్టం ఒప్పుకోదన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయ సేవాధికార సంస్ధలు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనార్ధం అగ్రి లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. రైతులకు చట్టాలపై అవగాహన కల్పించడం, రైతు సంబంధ ప్రభుత్వ పథకాలను వారికి వివరించటం ముఖ్య ఉద్దేశాలుగా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉండి రైతులకు న్యాయ సలహాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జెడీప సరిత,ఏడీప ఏ.శ్రీనివాసరావు, తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో



షేక్ సిలార్ సాహెబ్, ఏవో బి.తారాదేవి, సర్పంచ్ జె.లూసి, సొసైటీ అధ్యక్షులు తీర్దాల చిదంబరరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఏ.అచ్చయ్య,సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్, గ్రామ సమన్వయ సమితి అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఏఈవోలు ఉష, మున్ని, మహేష్, ఏపీవో ఏ.శ్రీరాణి, ఆర్ఐ మౌనిక, ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసి జి.గబ్రునాయక్,కొనకంచి శంకర్‌రావు,పోలూరి రామచంద్రయ్య,కొమ్మినేని భద్రయ్య,జర్పల రమేష్,గట్టికొప్పుల నారాయణరెడ్డి,రైతులు, రైతు ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు. జడ్జికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం రైతులు,అధికారులు,ప్రజాప్రతినిధులు శాలువా కప్పి సత్కరించారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :*

జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎన్నిసార్లు చెప్పిన ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల సమ్మె చేయాల్సిన పరిస్ధితి ఏర్పడిందని, ఇప్పటికైనా జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలను అందంగా తయారు కావడానికి కారణం జూనియర్ పంచాయితీ కార్యదర్శులని ఇప్పటికైనా వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు సీపీఎం పార్టీ సంఘీభావం తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు సాలె ఉపేందర్, రమేష్, యాకయ్య, వినోద్, ప్రసన్న, పావని, వసంత, సీపీఎం నాయకులు నాగాటి సురేష్, పాపిట్ల సత్యనారాయణ, కొలిచలం స్వామి, నిర్పుల వెంకటేష్, తుర్క వెంకన్న, మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ ఎత్తివేసి ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలి

*ముదిగొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని ఎత్తివేసే ఆలోచనలను ప్రభుత్వం విమరించుకోవాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పోనుకుల సుధాకర్ అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్ధలన్నింటిని, హాస్టల్‌లను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని, ముదిగొండ బీసీ హాస్టల్ ఎత్తివేయటం సిగ్గుచేటుగా భావిస్తున్నాం. ఎన్నో పోరాటాల ఫలితంగానే ముదిగొండలో హాస్టల్ ఏర్పాటు చేశారని, ఇప్పుడు బీసీ హాస్టల్ ఎత్తివేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, హాస్టల్ వార్డెన్ రెండు హాస్టల్‌లో కలిపి ఒకే వార్డెన్‌గా నియమించారని, అక్కడికి, ఇక్కడికి రాలేక హాస్టల్ వార్డెన్ సార్ సతమతమౌతున్నారు. హాస్టల్ వార్డెన్ 60మందితో ఉన్న విద్యార్ధుల అడ్మిషన్లు తొలగిస్తూ తమ దగ్గర 20మంది ఉన్నారని, విద్యార్ధులు లేరనే కారణం చూపి హాస్టల్ ఎత్తివేయాలనుకుంటున్నారు. ఈ చర్యను వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. విద్యార్ధులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ఈ సమస్యను బీసీ డీడీ జ్యోతి, ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి కూడా తీసుకొని పోతామని అన్నారు.

## మానవత్వం చాటుకున్న పంచాయతీ సిబ్బంది

*ముదిగొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :*



గోకినేపల్లి గ్రామానికి చెందిన తోటమల్ల రవీందర్ అదే గ్రామంలో గ్రామ పంచాయితీ గుమస్తాగా విధులు నిర్వహిస్తున్నారు. గత కొద్ది కాలంగా వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న తోటమల్ల రవీందర్ ఖమ్మంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న గ్రామపంచాయితీ వర్కర్స్ వారి యూనియన్ తరుపున శుక్రవారం రూ. 15,000లు ఆర్ధిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కోటమైసమ్మ దేవాలయంను సందర్శించిన ఉప కమీషనర్

*కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

కొత్తలింగాల కోట మైసమ్మ అమ్మవారి దేవాలయంను ఉప కమీషనర్ దేవాదాయ శాఖ వరంగల్ జోన్ శ్రీకాంత్‌రావు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా దేవాలయ పున: నిర్మాణ పనులను పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని దేవాలయ కమిటీకి, దేవాలయ అధికారులను కోరారు.గ్రామ పెద్దల సమక్షంలో పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్ సులోచన, సూపరింటెండెంట్ వీరస్వామి, గౌరీశంకర్, ఖమ్మం విభాగం ఇన్సిపెక్టర్ సమత, కందుకూరు గ్రూప్ టెంపుల్ కార్యనిర్వహణాధికారి వివి నర్సింహారావు, ఆలయ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సభ్యులు మొండ్రు పుల్లయ్య, నాగజ్యోతి, కాంతమ్మ, గోపిరెడ్డి, పెద్దలు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ కాంతమ్మ, ఉప సర్పంచ్ చిన్న వెంకటేశ్వర్లు, టి.చిదంబరావు, అనంత రామయ్య, నర్సిరెడ్డి, బావ్‌సింగ్, దేవాలయ నిర్వహణ అధికారి ఎన్.శేషయ్య, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: కామేపల్లి మండలం నెమలిపురి తండాకి చెందిన సపావట్ దస్రు కుమారుడు వివాహానికి డిసిసిబి డైరెక్టర్,మాజీ జెడ్‌పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, గుగులోతు రమేష్, గుగులోత్ కిషన్, సపావట్ రమేష్, సపావట్ ఇస్రా,సపావట్ బుచ్చు, రవి, ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయండి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోళ్ళను వేగవంత వంతం చేయాలని ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నంబూరి శాంత మార్కెట్ సిబ్బందిని ఆధేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. శుక్రవారం నేలకొండపలి ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆమె సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ళ తీరును ఆమె పరిశీలించారు. వర్షం వస్తే ధాన్యం తడువకుండా ఉండేందుకు గాను టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు. రైతుల ధాన్యం కొనుగోలుతో పాటు కాటాలు కూడా తొందరగా వేయాలని ఆమె వ్యవసాయ మార్కెట్ హమాలీలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకుడు నంబూరి సత్యనారాయణ, పలువురు రైతులు, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*



తడిసిన ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నేలకొండపలి ్ల మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపలి ్ల మండలంలోని వివిద గ్రామాలలో పంట కళ్ళాలలో తడిసిన ధాన్యంను, పంట చేలను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పొలాల్లో పడిపోయిన పంటలను మాత్రమే నష్టపరిహారం క్రింద నమోదు చేస్తున్నారని ఆయన చెప్పారు. నిలువు మీద ఉండి వడగళ్ళ వర్షానికి గింజలు రాలిపోయిన పంట పొలాలను కూడా నష్టపరిహారానికి ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో అధికారులు ఇప్పటికే తీవ్ర జాప్యం చేసారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మక్కలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. అలాగే, మామిడి రైతులకు నష్టపరిహారం అందచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు నిరసన దీక్ష



*నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన ధీక్షలు చేపట్టారు. జేపిఎస్‌లను క్రమబద్ధీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాధాలు చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె ధీక్షలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బి.దినేష్, కార్యదర్శులు ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, ఎస్‌కే.ఇబ్రహీం, జి.కోటేశ్వరరావు, వి.గోపిక తదితరులు పాల్గొన్నారు. ( కార్యదర్శుల నిరవధిక సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు తన మద్దతుతో సంఘీభావం తెలిపారు.

# జిల్లాలో ఎంపీడీవోల బదిలీలు

**- 16 మందిని బదిలీ చేసిన కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:**

జిల్లాలో పనిచేస్తున్న వివిధ మండలాల ఎంపీడీవోలను బదిలీ చేస్తూ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంత కాలంగాఒ ఒకే మండలంలో పనిచేస్తున్న ఎంపీడీవోలను ఈ మేరకు ఏక కాలంలో మొత్తం 16 మందిని బదిలీ చేయడంతో పాటు బదిలీ అయిన స్థానాలను కూడా భర్తీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే ఆయా మండలాల్లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆళ్లపల్లి ఎంపీడీవో మంగమ్మను చుంచుపల్లి మండలానికి, చుంచుపల్లి ఎంపీడీవో సకినాల రమేష్‌ను లక్ష్మీదేవిపల్లికి బదిలీ చేశారు. లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో రామారావును ఆళ్లపల్లిలో నియమించారు. చంద్రుగొండ ఎంపీడీవో అన్నపూర్ణను అన్నపురెడ్డిపల్లికి, అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో రేవతిని చంద్రుగొండకు బదిలీపై నియమించారు. సస్పెన్షన్‌కు గురైన ఎంపీడీవో శంకర్‌ను కరకగూడెం ఎంపీడీవోగా బదిలీ చేశారు. కరకగూడెం ఎంపీడీవో శ్రీనును ములకలపల్లికి, ములకలపల్లి ఎంపీడీవో నాగేశ్వరరావును దమ్మపేట మండలానికి బదిలీ చేశారు. దమ్మపేట ఎంపీడీవో చంద్రశేఖర్‌ను పినపాక మండలానికి, దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళిని మణుగూరుకు బదిలీ చేశారు. మణుగూరు ఎంపీడీవో వీరబాబును టేకులపల్లికి, టేకులపల్లి మండల ఎంపీడీవో బాలరాజును ఇల్లెందుకు బదిలీ చేశారు. ఇల్లెందు ఎంపీడీవో అప్పారావును పాల్వంచ మండలానికి, పాల్వంచ ఎంపీడీవో రవీంద్రప్రసాద్‌ను చర్ల మండలానికి, వెయిటింగ్ లిస్టులో ఉన్న జి.శ్రీనివాసరావును అశ్వారావుపేట ఎంపీడీవోగా నియమించారు. దుమ్ముగూడెం ఈవోఆర్డీ ముత్యాలరావును అదే మండల ఎంపీడీవోగా పూర్తి అధనపు బాధ్యతలు అప్పగించారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**-వైభవోపేతంగా పట్టాభిషేకం**

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అనంతరం శ్రీస్వామి పట్టాభిషేక తంతును వైభవోపేతంగా నిర్వహించారు.

## శ్రీసీతారాముల వారి ఆభరణాలను తాజా ఈవోకు అప్పగించిన మాజీ ఈవో

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమాదేవీకు మాజీ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బీ.శివాజీ ఆభరణాలను శుక్రవారం అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఈవోలతో పాటు దేవాదాయ శాఖ జ్యూవెలరీ వెరిఫికేషన్ అధికారి, అసిస్టెంట్ కమీషనర్ అంజనీదేవీ పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-దుమ్ముగూడెంలో పంట పొలాల్లో పరిశీలించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఇటీవల సంబవించిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని కే.లక్ష్మీపురం, సున్నంబట్టి, కేశవపట్నం, లక్ష్మీనగరం తదితర గ్రామాలలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య పర్యటించి ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .. అకాల వర్షాలకు వరి, మిర్చి, తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులతో సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

**-వేల్పుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే**



ఆదివాసీ గిరిజన సాంప్రదాయ వేల్పుల జాతరలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొన్నారు. మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామంలో ఆదివాసీలు నిర్వహిస్తున్న వేల్పుల జాతరను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, మేళతాళాల తో, గిరిజన సాంప్రదాయాలతో ఎమ్మెల్యే వీరయ్యకు స్వాగతం పలికారు. ఆదివాసీ సాంప్రదాయాలను కాపాడుకోవాలని జాతరలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, సోడి చలపతి, కనుబుద్ధి దేవా, ఉబ్బా వేణు, సోడి చంటి గుమ్మడి శ్రీను, సమ్మయ్య పాల్గొన్నారు.

# నీ చితిలో నీకు తోడుగా వస్తా..

**-నువ్వు లేని జీవితం నాకొద్దు**
**-భర్త (జవాన్) చితిపై పడుకుని భార్య రోదన**
**-మిన్నంటిన ఆర్తనాధాలు**

**చర్ల, ప్రభాతవార్త :**



చావైనా బ్రతుకైనా నీతోనే .. నువ్వు లేని జీవితం నాకొద్దు నీతో పాటు నన్ను తీసుకుని వెళ్లు .. నన్ను ఆపకండి చనిపోనియండి అంటూ భర్త చితిపై భార్య పడుకుని రోధిస్తూ ఉన్న తీరు పలువురిని కలిచివేసింది. ఈ హృదయ విధారకరమైన గుండాల ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నీరం గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే .. దంతెవాడ జిల్లా అరాన్‌పూర్‌లో డీఆర్జీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీ బాంబ్ అమర్చి పేల్చిన ఘటనలో 10 మంది జవాన్లు ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ మృతుల్లో బీజాపూర్ జిల్లా నీరం గ్రామానికి చెందిన జవాన్ లఖ్ము ఉన్నారు. దంతెవాడలో అధికారిక లాంఛనాలతో మృతులకు నివాళ్లు అర్పించిన సీఎం భూపేశ్ బఘేల్ వారి త్యాగాలు వృధా కానివ్వం అన్నారు. అనంతరం జవాన్లు మృతదేహాలను వారి వారి స్వగ్రామాలకు పంపించారు. జవాన్ మృతదేహాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అనంతరం లఖ్ము మృతదేహాన్ని కుటుంబసభ్యులు అంత్యక్రియలు జరిపందుకు పూనుకున్నారు. భర్త అంతిమ యాత్రలో పాల్గొన్న భార్య తూలే మద్కామి భర్త నుండి దూరం అవ్వడాన్ని జీర్ణించుకోలేక పోయింది. ఒక్కసారిగా అతని చితిపై పడుకుని భర్తతో పాటు నేను చనిపోతానని ఇద్దరికి కలిపి పరిలోకానికి పంపించాలని వేడుకుంది. భర్త చితిపై భర్య పడుకుని ఏడుస్తున్న తీరు అక్కడ వారిని మరింత శోభకు గురిచేసింది. దీంతో కుటుంబసభ్యులు బంధు మిత్రులు ఆమెను వాదించారు. అయినా వినకపోవడంతో పిల్లల కోం అయినా జీవించాలని కోరడంతో ఆమె శాంతించారు. జవాన్ లఖ్ముకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## మే 2న బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం సమావేశం

**- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 28 - ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని రైటర్‌బస్తీలో ఉన్న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అధ్యక్షతన మే 2వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే బీఆర్ ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లెందు, కొత్త గూ డెం నియోజకవర్గాలకు చెందిన నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడుల, మండల యువజన విభాగం అధ్యక్షులు, టౌన్ యువజన విభాగం అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న యువజన విభాగం నాయకులు, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో అన్ని ప్రాంతాల నుంచి గ్రామాల నుం చి పెద్ద ఎత్తున ఈ సమావేశానికి ప్రతీ ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



